శ్రీరస్తు.

శ్రీమదఖండమహీమండలమండనాయమానంబగు

శ్రీభద్రాచలంబున నెలకొన్న

శ్రీమత్కోదండరాముని కరుణఁబడసిన

పరమభాగవతశిఖామణియగు

రామదాసుచరిత్రము.

శ్రీహరిభోజన శింగరిదాసుగారిచే రచియింపఁబడిన

తోహారాతోడ

అచ్చుటప్పట రామదాసుగారిచే రచియింపఁబడిన కీర్తనలును

ఆయా కీర్తనలకు ముందు సందర్భానుసారముగా

వచనంబులును.

శ్రీరామస్తుతిప్రతిపాదకంబులగు పద్యంబులునుఁ జేర్చి

పుదూరు.

అల్లాడి, నారాయణశాస్త్రిచే

శంకరగుణదర్పణముద్రాక్షరశాలయందు


ముద్రింపించి ప్రచురింపఁబడియె.

తండయార్పేట.

చెన్నపట్టణం.

1896.





శ్రీరస్తు.

శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః.

శ్రీభద్రాచల మాహాత్మ్యము.

శ్లో॥ శ్రీరామం జనకాత్మజా కుచతటీశ్రీగంధ పంకోల్లస
ద్వక్షోవీధి సుదారహారశ్రితమునిప్రాదుర్భవత్కల్పకం।
బ్రహ్మేశానసుఖామరస్తుతభుజంబ్రహ్మాండభాండాధిపం।
వందేకోసలకన్యకాసుతమహంవారాశిగర్వాపహమ్॥

శ్రీమద్భగవద్భక్తాగ్రగణ్యుండగు భద్రాచల రామదాసు చరిత్రంబునకు మొదట శ్రీబ్రహ్మాండ పురాణస్థ గౌతమీ మాహాత్మ్యంబునందు వివరించిన ప్రకారంబున సంక్షేపరూపంబుగా దెలుపునట్టి భద్రాద్రిక్షేత్ర మాహాత్మ్యంబునకు కథాక్రమం బెట్టిదనిన. * * *

సకల పురాణ కథాశ్రవణ కుతూహలాయత్త చిత్తులగు శౌనకాది మునీంద్రులు పౌరాణిక శ్రేష్ఠుండగు సూతునవలోకించి యో మహాత్మా సకల జనులకు ప్రీతికరంబై యుండునట్టి యొక్క పుణ్యకథ దెలుపుమని యడిగిన నతండా సభకులంజూచి మునీంద్రులారా వినుండి భూలోకంబున దండకారణ్యమధ్యంబున గోదావరీతీరంబున శ్రీరామక్షేత్రంబై జనన మరణ వ్యాధి బాధా పీడితులగు నరుల కమృత పదం బొసంగుటకై తారకనాముండగు శ్రీరాముండు సీతా లక్ష్మణ సమేతంబుగా వేంచేసియుండునట్టి భద్రాచలంబను పర్వతశ్రేష్ఠం బొకటి గలదది పుణ్యప్రదంబును సేవక నికరాభీష్ట ప్రదంబును గాన నా క్షేత్రమహిమ యిట్టిదని యెఱింగి వక్కాణింప బ్రహ్మదేవునికైన శక్యంబుగాదు అయినను నా నేర్చుకొలంది దెలిపెద సావధానచిత్తులరై వినుండని పలికి సూతుండు మరల వారల నాలోకించి పూర్వకాలంబునందు సర్వ పర్వతంబులకు నధిపతియగు మేరుపర్వతంబు తన భార్యయగు మేరుదేవితోడంగూడి పుత్రార్థియై బ్రహ్మదేవునుద్దేశించి బహుకాలంబు వాన గాలి యెండవలన గలిగెడి శ్రమకు నోర్చి యత్యుగ్రంబగు తపంబు సలుపుటయు నప్పరమేష్ఠి యమ్మేరు వొనర్చెడి తపంబునకు మెచ్చి ప్రత్యక్షం

పై నీకిష్టంబగు వరంబు గోరుమిచ్చెద నవుడు నప్పర్వతశ్రేష్ఠుండా చతుర్ముఖుని నే
కప్రకారంబుల బ్రార్థించి దేవా నాకు శ్రీరామధ్యానపరాయణుండగు సుపుత్రుండు
గలుగునట్లనుగ్రహింప రక్షింపు మనిన నంగీకరించి బ్రహ్మదేవుం డవ్వరం బతని కిచ్చి
యంతర్ధానంబు నొందెను తదనంతరంబున గొంత కాలంబునకు మేరువునకు బ్రహ్మాను
గ్రహ ప్రకారంబున మేనకాదేవివలన భద్రుండను పుత్రుండు పుట్టె నాభద్రుండు రామా
నుగ్రహంబువడసి యాదేవునకు నివాసంబగుటకు మూల కారణంబగు పురాతన కథ
యొకటి కలదు తత్ప్రకారం బెట్టిదనిన పూర్వకాలమునందు దశరథకుమారుండైన
శ్రీరామచంద్రుండు తండ్రియాజ్ఞ ప్రకారంబున వనవాసంబు సేయంజని దండకారణ్యం
బు ప్రవేశించి యయ్యరణ్యమునం దిరుగుచుండు కాలంబున నొక్కనాడు సీతాలక్ష్మణ
సమేతుండై పోవుచు నొక్కచోట శిలాతలంబును నతినిర్మలంబునునైన గొప్పశిలంజూచి
మార్గాయాసంబుపోగొట్టుకొనుటకై యాపాషాణంబుపయిం గూర్చుండియుండుటవల
నంగలిగిన సౌఖ్యాతిశయమున కానందించి యాశిలనుజూచి నీవు మాకిచ్చుట సంప్రా
ప్తమైన మార్గాయాసమును బాపితి గావున నీవు సుకృత విశేషంబునం జేసి పరకాలంబు
నకు మేరు పర్వతంబునకుం దద్భార్యయగు మేనకాదేవివలన బుత్త్రుండవై జన్మించి శైల
రూపధారివై మాకత్యంత ప్రియభక్తుండవు కాగలవని యానతిచ్చి యథేచ్ఛం జనియె.
తర్వాత నాపాషాణంబు కడస్వరూపంబయ్యును శ్రీరామప్రసాదంబువలన జ్ఞానవంతం
బై కొంతకాలంబునకు మేరుగిరికిం గుమారుండై పూర్వజన్మ జ్ఞానముగలిగి తొల్లి సీతా
వల్లభుండానతిచ్చిన వాక్యంబుల దలంచి భక్తపరాధీనుండును లోకనాయకుండును
నగు శ్రీరామదేవుని నత్యంతభయభక్తియుక్తుండై ధ్యానించుచు బహుసహస్రవర్షం
బులు మహోత్తరంబగు తపంబు చేసిన దయానిధి యగు శ్రీమన్నారాయణుండు శ్రీవైకుం
ఠంబున లక్ష్మీసమేతుండై సనకసనందనాది నిత్యసూరులు పరివేష్టించి కొలువ శేష
శాయియై లీలావినోదంబులం జేయుచుండియు భక్తవత్సలుండుగావున నిజభక్తుండగు
భద్రునిం గడతేర్చి రక్షింప గోరి శ్రీరామభద్ర రూపంబు ధరించి శ్రీదేవియు నాదిశే
షుండును సీతాలక్ష్మణులై వెంటనంటి రాగా ధనుర్బాణములు నంపుల పొదియును
చేకొని భద్రుండు తపోనిష్ఠుండై యున్నచోటికి కరిగి యతనితో నీతపంబునకు మెచ్చితి
వరంబు లడుగు మిచ్చెదనని యానతిచ్చిన రామచంద్రుని గంభీర వాక్యములు విని భ
ద్రుండు కనులు దెరచి తనకెదుట నీలమేఘచ్ఛాయగల దేహంబుతో కోటిమన్మథాలం
కారుండై నీలమేఘ మధ్యంబున తళతళ మెరయుచుట్టి మెరుపుపోలిక తనప్రక్క జానకీ
దేవి నిలువగా స్వర్ణవర్ణశరీరుండును సర్వభూషణాలంకారుండునగు లక్ష్మణుండు
ను ధనుర్బాణంబులు కరంబులం బట్టి తనకన్నెదుట నిలువ జగన్మోహనుండును రత్న
భూషణ కిరీటాంగదహారాద్యాభరణంబులు ధరియించి సాక్షాత్కరించిన సీతా
పతింజూచి నిజస్వామింగా నెఱింగి భయంబును సంభ్రమంబును మనంబున బెనగొనగను
గొనల నానందబాష్పంబులు గురియ పులకాంకితశరీరుండై భద్రుండు రామభద్రు
నకు సాష్టాంగదండప్రణామంబు చేసి కరంబులు ముకుళించి స్వామీ శంఖచక్రగదా
పద్మ శార్ఙ్గాద్యాయుధంబులు ధరియించి సమస్తలోకంబులకును శుభమునిచ్చుచు ద
యాపరమూర్తివై నాబోటిజనులకు మోక్షంబిచ్చి రక్షించుచు ననంతకోటిసూర్యప్ర
కాశ తేజోమూర్తివై ప్రకాశించుచుండెడి నీకు నమస్కరించెద నన్ను జడుండనియును

మాఘమందెవరియును పరిహరింపక ననుగ్రహించి మెచ్చి వరంబడుగుమిచ్చెదనని యానతిచ్చి
ని బ్రహ్మరుద్రాది దేవతాసాధ్యులకయిన నుపాసకనియమమ్ముంగాంచి మీవలన ననుగ్రహింపబ
డితిని గావున నాకింతకంటె నెక్కుడువరంబుకోరుటకుతోచలేదు కాబట్టి జానకీ లక్ష్మణస
మేతంబుగా నాశిరంబున నివసించియుండునట్టి వరంబిచ్చి రక్షింపగోరుచున్నవాడనని మఱి
యు నుంబ్రార్థించుచున్న భద్రునియందు దయగలవాడై రామచంద్రుండు భద్రుడా నీవుకో
రిన వరంబిచ్చితి చంద్రసూర్యులును నక్షత్రంబులును భూమ్యాకాశంబులు నుండుపర్యంతం
బును నన్ను మస్తకంబున ధరియించి నాకు సేవ జేయునట్టివారికి సకలసౌఖ్యంబులను గలుగ
జేయుచు మిగుల ప్రసిద్ధుండవై పర్వతస్వరూపంబున నుండుము కల్పాంతంబున నాయనుగ్ర
హంబువలన నీజడస్వరూపంబు విడిచి నిర్మలజ్ఞానసంపన్నుండవై మత్పదంబగు వైకుంఠంబు జే
రి సుఖించుచు వేదాదిగా నెవ్వరేనియు భక్తిశ్రద్ధాపూర్వకంబుగా నిన్ను జూచిరేనియు నన్ను
మస్తకంబున ధరియించియుండెడు నీకుభాగమూలంబున స్నానసుస్నానంబులు సలిపి భక్తి
యుక్తులై నూటెనుబది ప్రదక్షిణంబులు చేసిరేనియు నిర్మలజ్ఞానసంపన్నులై మదీయనివాసంబు జే
రి సుఖించుదురు మఱియు నగస్త్యనక్షత్రప్రకారంబున నాకుప్రియంబగు సీతారామోత్సవంబున
లిపిరేనియు నియమయుక్తులై యజ్ఞోపవీతదానాదులొసగిరేనియు సంతోషచిత్తులై యథా
విధి నన్నదానంబుచేసిరేనియు నట్టివారు దయాళులై ఐశ్వర్యసంపన్నులయి యంత్యకా
లంబున నన్నుగాంచి సుఖించుచుందురు గాక పూర్వకాలంబునందు భగీరథుండు ఆకాశ
గంగను భూలోకంబునకు గొనివచ్చిన చందంబున గౌతమమహామునీంద్రుండు సహ్యాచల
యానలమధ్యంబున నుండి జగత్పావనియగు గోదావరీనది దోడ్కొనిరాగలండు గావు
న నానదినికటంబున గౌతమియనుపేర ప్రవహించుచు నిజసలిలధౌతదేహులగు జనుల
కు సకలపాపంబులం బోవ మ్రగ్గించుచుండుం గావున నానదియె విరజానదియును నేను
నివసించియుండెడి నీశిరఃప్రదేశంబె వైకుంఠంబని తలచి యెవ్వరిందు వసించియుండుదురో
వారు పూర్వజన్మంబునం జేసిన పాపంబులం బాసి పుత్రపౌత్రాభివృద్ధిగలిగి సమస్తసంపద
లొసగినంబుల నెల్ల భోగంబుల ననుభవించి యంతంబున మన్నిలయంబగు వైకుంఠంబున
వసింతురని యివ్విధంబున శ్రీరామభద్రుండు భద్రునితో నానతిచ్చి తదీయమస్తకంబున
నివసించె కావున నదియాదిగా నీభూలోకంబునంగల జనంబులకు సేవ్యంబై కలియుగవైకుం
ఠంబనం బ్రసిద్ధమై శ్రీరామచంద్ర తద్దాత్మ్యప్రాప్తి విశేషంబువలన భద్రాద్రియను నామ
ధేయంబున శుభస్వరూపంబై వెలింగెం గావున నిప్పుడీలోకంబున నెవ్వరేని వేలుగోరున
ట్టివారు భద్రాచలంబున శ్రీరామనవమినాడు దేవాదిదేవుడైన భక్తులకభయంబిచ్చి రక్షిం
చుచుండెడి శ్రీరామదేవుని దర్శించి తులసీదళపుష్పగంధాక్షతంబులచే నాదేవుని పాదార
విందంబుల నర్చించి రామకీర్తనంబులు పాడుచు నారాత్రిజాగరణంబు సలిపిరేని శ్రీరామ త
దాత్మ్యంబునొందుదురు నవమినాడుపవసించి మరునాడు పారణంబుసేయునపుడు బ్రా
హ్మణులకు ప్రియపూర్వకంబుగా భోజనంబుపెట్టిరేని గంగాతీరంబున గాని దివ్యక్షేత్రం
బున సహస్రబ్రాహ్మణసంతర్పణంబు జేసినఫలంబునొంది సప్తజన్మంబుల జేసిన స్వర్ణస్తే
యగురుపత్నీసంగమబ్రహ్మహత్యాది మహాపాతకంబులెల్ల నశించి ముక్తులగుదురు, మఱియు
నీభద్రాచలంబుచుట్టును రెండుకోసులదూరంబునకులోపలనైత్రిలోక్య ప్రశస్తంబులగు
పుణ్యతీర్థంబులన్నియు శ్రీరామాజ్ఞవలన సన్నిహితంబులై యుండును గావున నచ్చటమూ
డురాత్రులు నివసించినవారలు శాశ్వతసుఖప్రాప్తినొందుదురు. అదియెట్లనిన త్రిలోకసం

చారియగు నారదుండు బ్రహ్మదేవునివలన నీక్షేత్రమాహాత్మ్యమును విని యారాఘవక్షేత్రంబునకువచ్చి గోదావరీతటంబున రామకథాగానంబు సేయుచు బహుకాలంబు నివసించి పిదప దేవలోకంబునకుం జనియెను.

*

కావున నీయాభద్రాద్రిమహిమంబు సవిస్తరంబుగా వర్ణింప సహస్రదివ్యసంవత్సరంబులైనను జాలవు గాన నాశక్తికొలంది నీసంక్షేప రూపంబుగా మీకుం దెలిపితినిది గాక మరియు నొక్కవిశేషంబు గలదు వినుండు. ఈభద్రశైలంబున కాగ్నేయభాగంబున రెండుకోసులదూరంబునందు గోదావరీగర్భంబున శేషేశ్వరంబనియు యూష్మకుండంబనియు నున్నయవి వానిమాహాత్మ్యం బెట్టిదనిన పూర్వకాలమునందు సర్పములకు ప్రభువైన శేషుడు నాగలోకమునకు ప్రభువై యున్నకాలంబున క్రూరులగు రాక్షసులు కొందరు రసాతలంబునకుబోయి యానాగలోకంబు నాక్రమించగా నారాక్షసులతో పోరాడజాలక బ్రహ్మలోకమునకుం బోయి బ్రహ్మతో తనకు రాక్షసులవల్ల గలిగిన పోరామి నెఱింగించెను. అప్పుడా బ్రహ్మదేవుడు శేషునింజూచి నీవు భూలోకంబునకుం జని భద్రాచలనికటంబున గౌతమీతీరంబున మహేశ్వరధ్యానతత్పరుండవై తపము సలుపుము నీకార్యసిద్ధియగు నని పలికిన శేషుండును దత్ప్రకారమున భూలోకంబునకువచ్చి గౌతమీతీరముజేరి యం దొక్కప్రదేశంబున శివప్రతిష్ఠగావించి యద్దేవునుద్దేశించి జపతపములు నియమపూర్వకముగా జేయుచు నొక్కయగ్నిగుండమును గావించి యందభిచారహోమము చేసిన భక్తసులభుండగు కాలకంఠుండతని నియమకృత్యంబునకు మెచ్చి ప్రసన్నుండై సర్వశత్రువినాశనియును ప్రతీకారమునగు నొక్కశూలంబొసంగి దీనివలన నీకు కీడుసేయుచుండెడి రాక్షసులంజయించి నిజపదంబేలుకొనుమని యానతిచ్చిన నాగేంద్రుండు సంతసించి యమ్మహాదేవుననేకప్రకారములం బ్రస్తుతించి యచ్చోటనుండి రసాతలమునకుజని శివదత్తంబగు శూలంబుచే శత్రులనెల్లం బరిమార్చి రాజ్యసుఖములననుభవించుచు స్వజనపోషకుండై యుండె. శేషుండు పాతాళంబుననుండి భూలోకమునకువచ్చి గౌతమీ నదీతీరంబున నిజాభీష్టసిద్ధి నొందిచనినదా నాకాలంబున శేషుండు భూలోకంబుననుండి నాగలోకంబునకుం బోయిన బిలద్వారంబున భోగవతీజలంబులు పైకి గౌతమీనదీప్రవాహంబునం గలిసె గావున నాచోటు రసాతలగంగాసంగమంబన ప్రసిద్ధినొందెనది యాదిగా శేషునివలన ప్రతిష్ఠింపఁబడిన దగుటవలన నాశివక్షేత్రంబు శేషేశ్వరస్థానంబనియు నాశేషుండభిచారహోమంబు గావించిన గుండంబు మహాగ్నిజ్వాలాసహితమై శమింపక నందలి జలంబుష్ణంబుగ నుండుటం జేసి యూష్మకుండంబనఁ బ్రఖ్యాతంబయ్యె నిట్లు ద్విధంబున శేషేశ్వరుండును నూష్మకుండంబును రసాతలగంగాసంగమంబును శేషునివలనం బ్రవర్తిల్లుటం జేసి యాతీర్థంబు శేషతీర్థంబనఁ దనరి సర్వజనమనోభీష్టదాయకంబునఁ బవిత్రమై వెల్లుచుండు గావున మానవులెవరేనియు నీతీర్థంబున భక్తియుక్తులై స్నానంబును దానంబును జపంబును దపంబును దమశక్తికొలంది నిచేసిరేని వారలకు ముక్తికరతలామలకంబుగనుండునట్లు చేయునో పనివారలు త్రికరణశుద్ధిగలిగి ఈభద్రాద్రిమహిమయును శేషేశ్వరప్రభావంబును రసాతలగంగాసంగమ ప్రకారంబును వినియానందించిరేనియు మనంబునం దలంచిరేని నిజాభీష్టసిద్ధి గలిగి యంతంబున శ్రీరామపాదారవింద పరాయణులై వైకుంఠప్రాప్తిగలిగి కైవల్యసుఖంబుల ననుభవింపగలరని బ్రహ్మాండపురాణోక్తప్రకారంబున సూతుండు శౌనకాదిమహామునీంద్రులకుం జెప్పెను.

ఇది శ్రీమద్భద్రాచలమాహాత్మ్యము - సంపూర్ణము.


శ్రీరస్తు.

రామదాసుగారు భద్రాద్రిరాముని కైంకర్యము చేయుటకు కారణము.

భద్రాచల సమీపంబున నొక గ్రామంబున తమ్మల దమ్మక్కయను నొక్క భక్తురాలు తనకూతురితో నివసించియుండగా శ్రీరామచంద్రుండా దమ్మక్క యొక్క మనశ్శుద్ధినెరిగి యొకనాటి రాత్రికాలంబున నామె నిద్రించుచుండగా నామె స్వప్నంబునం గనంబడి యో భక్తురాలా నేను భద్రగిరిశిఖరమునందుండెడి శ్రీరాముడను నీవు మిక్కిలి భగవద్ప్రేమాశక్తిగలిగిన దానవు కాబట్టి నాకుపూజచేసి నేని పర్వతమునందుండెడు సమాచారము సమస్త జనులకును తెలియపరచి నాకు షట్కోత్సవాదులు జరుగునట్లుగా చేయుచుంటివేని కొన్ని దినంబులలో నాశ్రితుయభక్తుడైన వాడొకండీ గ్రామాధికారియై రాగలడతండు నాకు కోవెల గోపుర ప్రాకారమును కట్టించును అదివరకు నన్ను బూజింపుచుంటివేని నీకు కైవల్యప్రాప్తియగునని చెప్పి అంతర్ధానమాయెను అంతటనా తమ్మలదమ్మక్క నిద్రదెలిసి తెల్లవారగా తనకొమార్తెను పిలిచి తనస్వప్న వృత్తాంతమును చెప్పి తర్వాత నూరిలోనుండెడు జనులకందరికిని తెలియపరచి గ్రామస్థులును దానును నాటిమధ్యాహ్నమునకు భద్రాచలశిఖరము నెక్కి యచ్చట నొక్కప్రదేశమునందు చెట్టుతీగెలు మొదలైన వానిచేత కప్పబడి యుండెడు సీతారామలక్ష్మణ విగ్రహములను చూచి సంప్రోక్షణాది సమస్తకృత్యములను జేయించి పూజించి అది యాదిగా నిత్యము నా గ్రామాధికారియగు భద్రరెడ్డి యను కాపువాని మూలకముగా నివేదిత ద్రవ్యములను కొంత జనమును కొండ యెక్క పోవునపుడు వచ్చునపుడు సహాయముగా నుండుటకొరకు అమరప్పించుకొని తనశక్తికొలదిని చిన్నమంటపమును కట్టించి అందులో స్వామిని ప్రతిష్ఠ చేసి ఆ గ్రామస్థుల సహాయమువలన బ్రహ్మోత్సవము మొదలైనవి సేయించుచుండె ఇట్లుండగా నెలకొండపల్లె కాపురస్థుడైన గోపన్న జననాదిగా సద్భక్తియుందుండువాడు కాబట్టి భాగవతాది పురాణకథలు వినునపుడు బ్రహ్మాండ పురాణమునందు గౌతమి మాహాత్మ్యమును భద్రాచల ప్రభావంబును విని భద్రాద్రికింజని శ్రీరాముని సేవించి రామభజన సేయుచుండునట్టి భాగ్యం బెన్నటికొనగూడునో యని తలంచుచుండ నొకదినంబు స్వప్నంబున శ్రీరాముండు పూర్వము తమ్మలదమ్మక్కకు ప్రత్యక్షమైనట్లుగానే గోపన్నగారికిని ప్రత్యక్షమై నీకు భద్రాద్రి తాలూకా తహశ్శీలుదారిపని కాగలదు కాబట్టి నీవు శీఘ్రముందే బయలుదేరి గోలకొండపట్టణమునకు పోయి తానీషాను చూడుమనగా

నతడదరిపడిలేచి రాముడు తనకు సాక్షాత్కరించి చెప్పిన వాక్యములను తన మిత్రబాంధవులతో జెప్పి యాదినమే బయలుదేరి గోల్కొండకు పోయి తానీషా గారివల్ల ఫరవానా తీసుకొని భద్రాద్రికివచ్చి సర్కారు ద్రవ్యమని మనసున నెంచక ద్రవ్యమును వ్రయపఱచి గుడిగోపురప్రాకారాది కైంకర్యములును బ్రాహ్మణ సంతర్పణంబులుంజేసి తరువాత వచ్చిన బాధలకునోర్చి రాముని యనుగ్రహంబున పరమపద ప్రాప్తిని పొందిన వాడాయెను.





శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

శ్రీభద్రాచలరామదాసుచరిత్రప్రారంభము.



శ్రీతారకనామస్తుతి.

శ్లో॥ శ్రీమద్దివ్యమునీంద్ర చిత్తనిలయం సీతామనోనాయకం । వల్మీకోద్భవ వాక్పయోధిశశినం స్మేరాననం చిన్మయం । నిత్యంనీరద నీలకాయ మమలం నిర్వాణసంధాయినం । శాంతంనిత్యమనామయంశివకరం శ్రీరామచంద్రంభజే॥

త్రిమూర్తిస్తుతి.

ఉ॥ శ్రీకరలీలబ్రాణులసృజింపదలంచివిధాత తానవై । చేకొని వానిబ్రోచునెడశ్రీవిభుడైయువిసంహరింపభీ। మాకృతిదాల్చిమువ్వురకునవ్వలనొక్కటినై వెలుంగుసు । శ్లోకుంబురాణపుణ్యపురుషుఁ బరమాత్ముని భక్తిగొల్చెదన్॥

త్రిశక్తిస్తుతి.

ఉ॥ శ్రీయనవిష్ణుపేరురముచెన్నువహించియలంకరించిదా। వాణినాగశంభుమెయిసామునకొనినాణినాగనా। తోయజగర్భునెమ్మొగముదూకొని యేలెడునాదిశక్తిను। శ్రీయుఁజిరాయువున్ సరససిద్ధకవిత్వముమాకునీవుతన్॥

వినాయకస్తుతి.

క॥ ఘనవిఘ్నప్రతికారుఁ । మనఘుఁడుపురుషుంఁడుబ్రహ్మ మాద్యుండునిరం।

జనుఁడనుచు బ్రాహ్మణులెవ్వరి । గొనియాడుదురవ్వినాయకుని బూజింతున్॥

సౌరాష్ట్రరాగము - అటతాళము.

మూషకవాహనమునిజనవంద్య దోషరహితదళితాసురబృంద- శేషభూష
ణశైలవారధీచంద్ర-పోషితపరిజనపుణ్యైకకంద జయజయ-స్వామిన్॥ జయజ॥
జయజయహితవైరివర్గప్రచండ-జయజయగజముఖవక్రతుండ॥జయ॥౧॥అద్రిసు
తాసుతఅనవంద్యచరిత-భద్రభక్తభవభయహరముదిత- రుద్రాదిదిశరుజుమస్త
కసహిత-సద్రూపసరసజనముదితవినుత॥జయ॥౨॥లంబోదరధీరలావణ్యసార-
కంబుసుధానిధికర్పూరగౌర-సాంబసదాశివసత్కృపచతుర- సామవేదగీతసక
లాధార॥జయ॥౩॥శక్రాదిసురగణసన్నుతచరణ- శాతకుంభమణిదివ్యాభరణ-
ధిక్కృతసురవిఘ్నతిమిరాపహరణ-ధీరనారాయణతీర్థసుకరణ॥జయ॥౪॥

గీర్వాణాంధ్రకవిస్తుతి.

సీ॥ సంతతార్చితరామచంద్రపాదాంభోజు ప్రాచేతసు విగ్రప్రథము దలతు।
భారత।గ్రంథకల్పనదక్షుభజనంబు సేతు నాసత్యవతీతనూజు। శైలరాటనయాప్ర
సాదవర్ధితవాగ్విలాసు బ్రస్తుతి సేతు గాళిదాసు। పార్వతీవల్లభోపాసను నెమ్మది
బాముదు వేములవాడభీము।దనకవిత్వంబు నారాయణునకొసంగి। యవ్వ్యయంబై
నకైవల్యమందినట్టి।పుణ్యచరితుని బమ్మెరపోతరాజు। నాత్మగణుతింతు మతాం
వ్యాసులరుకొఁజు॥

శ్రీమదాంజనేయస్తుతి.

మ॥ తనరంగాయము చేత రామచరణద్వంద్వైకదాస్యంబు హెచ్చినభక్తిద
గువాక్కుచే నశేషముగ శ్రీరామనామప్రకీ। ర్తనముం జిత్తముచేత రామపరత
త్త్వధ్యానముం జేయు శ్రీ। హనుమంతున్ సముపాశ్రయింతు మదభీష్టార్థంబు సి
ద్ధింపగన్॥

సురటరాగము - ఆదితాళము.

ఆంజనేయుని గొలుతు శ్రీరామ- దాంజనేయుని గొలుతు॥ లంకలోనున్న సీ
తా జేవిశంక మాన్పినట్టి సంజీవరాయుని-లంకిణి పరిమార్చి రావణాసురుని-లంక
గాల్చినట్టి లాంగూలబలుని॥ ఆంజనేయు॥౧॥ నిండగు భానుమండలమును పండని
పట్టిన పరమసాహసుని- మెండగు రావణుమూలబలంబుల - పిండిచేసినట్టి భీమ
పరాక్రముని॥ఆంజ॥౨॥ దిట్టమైయక్షయకుమారుని- రెట్టలు పట్టిచీల్చిన బలుని
మట్టుబెట్టిన రావణాసురు- నట్టిట్టు జేసిన యంజనీసుతుని॥ ఆంజ॥

పరమభాగవతస్తుతి॥ క॥ మదిప్రహ్లాదార్జుననా। రదసనకసనందశుకపరాశ
రరుక్మాంగదభీష్మశౌనకాదుల। సదయాత్ముల భాగవతుల సతతము దలతున్॥

మానసబోధ.

శా॥ కాండవ్రాతము సల్పంగా నిలుపంగా ఖండింపగా నేర్చి తా । నిండార్తైయతిశాంతుడై సులభుడై నీకోరినల్లేదయా । భాండాగారము నంగజెన్నగు పరబ్రహ్మంబు నౌనవ్విభున్ । జెండించేవ్వ నలంప లేరు మనసా నశ్వేశు జింతింపవే॥

శా॥ ధీరా గౌరిసరనందనందన హరీ దేవౌఘచూడామణీ । ఘోరాఘౌఘహరా ముకుంద నృహరీ గోవింద శ్రీకృష్ణ సం । సారాంభోనిధికర్ణధార కమలాక్షా శౌరి దామోదరా । శ్రీరామాచ్యుత జానకీరమణ నిన్ సేవింతు నిష్టాప్తికిన్ ॥ ❀

నాటరాగము-జంపెతాళము.

జయజానకీరమణ జయవిభీషణశరణ-జయసరోరుహచరణ జయదీనతరణా॥హ॥ జయత్రిలోకశరణ్య జయభక్తకారుణ్య- జయగణ్యలావణ్య జయజగద్గణ్య॥హ॥ సకలలోకావాస సాకేతపురవాస--అకలంక నిజహాస యబ్జముఖహాసా॥హ॥ శుకమునివినుత సాత్రశుభరమ్యచారిత్ర మకరకుండలకర్ణ మేఘసమవర్ణా॥హ॥ కమనీయకోటీరకౌస్తుభాలంకార-కమలాక్ష రఘువీర కమలావిహారా॥హ॥ సమదరిపుడయాధీర సకలగుణగంభీర - అమలహృత్సంచార యఖిలాత్మిహారా॥హ॥ రూపనిర్జితమార రుచిరసద్గుణశూర-భూపదశరథకుమార భూభార॥హ॥ పాపసంఘవిదార పత్తృముఖసంహార శ్రీపతే సుకుమార శీతావిహారా॥హ॥

చ॥ ఘనులు మహానుభావులు జగన్నుతపుణ్యకథాప్రవీణులా। గ్వనదులు మీరెయుంగ నవప్రతసంఘము లేను నేర్తునే । రసనవాక పెద్ద జేసి కృపచేవినగోరుటగాడె తామ్ము షెం। చినశుకవాక్యము స్వీనగజిత్త మెలర్చెడు వారికై వడిన్॥ ❀

వ॥ ఇట్లు ఇష్టదేవతాభివందనంబును గీర్వాణాంధ్రిక విస్తుతియును జేసి పరమభాగవతశిఖామణియగు శ్రీరామదాసుచరిత్రంబు వక్కాణింపను పక్రమించెద॥

చ॥ జనవర వింతనీదు గుణసంపద మారుష వేషధారివై । ఘనయము సోహితాత్ములగనందర జేయుదు నిశ్చలుండవ । య్యనఘ జరింభుంతు వన్నిటను నాప్పియునోర్పటనున్న వెల్లమా । యనుస్వవశంబొనర్చియుద దాసు సరత్వ మునర్తువంతయున్ ॥

నాటరాగము- ఆదితాళము.

నమోస్తుతే రఘునాయకా॥ న॥ నమోస్తుతే రఘునాథపరాత్పర-రమామనోహర రణజయశూర॥న॥౧॥ పారావారవిహారగంభీర-పాథోధిశయన పంకజలోచన॥న॥౨॥ మందరగిరిధర మహితవిచార-మానితకాసార మణిమయహార॥న॥౩॥ వారణదుఃఖనివారణశుభకర- నారసింహ దాసావనలోలా ॥నమో॥౪॥

శా॥ శ్రీరామా రఘునందనా రఘుపతీ సీతామనోనాయకా । కామగ్న్యాభయ

దానహ స్తవర దా కాకుస్థవంశోద్భవా। వారిద్యా్రిస్థతమిస్రి తాపహారణాంత త్వాబ్ధిచంద్రోదయా। రాం రానాఇదిలోవసించిక్రుపతోరక్షింపరామొ్రిక్తైదక॥

సౌరాష్ట్రరాగము-రూపక తాళము.

భజన జేసేవిధము తెలియక డీ - నరులారమీరు-నిజముగనుగొని మోదమందండీ॥భ॥భజన జేసేవిధము తెలియక- నిజముగాహరిభక్తులనుకొనిమదగజము రీగవే్రియలేకనుసుజనులనిరిరుగంగ నేలను॥భ॥౧॥ వారువీరసి యెంచబోకండీ జనులారమీరు- నోరుచచ్చినవారుగాకండీ-వారువీరసియెంచు టెల్లనుసారము లేనట్టిహీనత-పౌరుషుల కేకాకపుణ్యాదారికథలం జేమియున్నది॥భ॥జ్ఞానులనుకొనియెగసిపడకండీ జనులారతత్త్వ-జ్ఞానమం దేమనసునిలుపండీ- జ్ఞానులనుకొనియెగసిపడియజ్ఞానములుపై బెట్టుకొనినను- మానసంబునమిట్టిజచ్చియుపూనిమరిజన్మించవలయును॥భ॥౩॥ ఝూటమాటలాడబోకండీ-నరులారకలియుగనాటకములోజిక్కబోకండీ- ఝూటమాటలాడిపొట్టకూటికే వేషములుదాల్చుక-మాటికియమబాధలచే కాటికేబోవంగ నేటికే॥భ॥౪॥మూలస్థానము తెలిసిబ్రతుకండీ-జనులారమీరు-మేలిమిగశ్రీహరినివెదకండీ- మూలస్థానము దెలిసిమీలోచాలగావెలిగేటిజ్యోతిలో-లీలమై వెలుగొందుబాలునినీలమధ్యమునందుదలచుక॥భ॥౫॥ధరణిశ్రీనరహరినిగొలువండీ-జనులారమీరు- పరమపదవినిబొందగోరండీ-భువనశ్రీఘటికాద్రినరహరిపరమభక్తవరులమనుకొని విరివిగానరసింహదాసుని-వరకవిత్వముసారమనుకొని॥భజన॥ ※

సీ॥ భూలోకముననొక్క బుధజనాగ్రణికథ జెప్పెదవినరయ్యా చెనుమీర। గోల్కొండపట్టణాంతర్వర్తియైయొప్పిభద్రాచలంబనిపరిబలుమన్న।పురమునతహశీలుపొలుపొందజేసెనుధీరుడైగోపన్నధీసమేతు। డతిభక్తియు క్తుండమనమృతగుణాఢ్యుండుప్రేమతోహరిసేవప్రబలజేసి। పరముకైకొనె దెను శ్రీరామభద్రకరుణ। నట్టిభక్తునిచరితంబునయముగాను। జెప్పెదనుచెవులవినరయ్యాసంభ్రమముగ। పరమభక్తులుసజ్జనుల్ప్రేమమీర॥ ※

సంధిచరణములు-తోహరా-నాదనామక్రియరాగము-ఆదితాళము.

శ్రీకరముగభద్రాచలమందును చెలగుశ్రీరాములకృపనూ-

ప్రాకటముగరామదాసఘనుడరిగె-పరమపదమునకునూ॥౧॥

ఇదివినరయ్యాశ్రీహరిగోవిందాయనరయ్యాజనులూ-

సదయుడుశ్రీరామదాసుకథవినిసద్గతిగనరయ్యానరులూ॥ఇది॥ ౨॥

సీ॥శ్రీకరంబైబుధసేవ్యమైసుజనావలోక్యమైకుజనావిలోకమగుచు।

నీసునై నను గాసిచేసి వాసికినెక్కు రాసింగములచేత భాస్యమగుచు।
మేటిజేరాలబల్పాటవంబున ద్రవ్య ధాటిగల్గుకిరాట కూటమగుచు।
స్వకులోచిత క్రియాదికములచే జెలువొందు శూద్రసమాజసుభద్రమగుచు।
గలితకాసారవనవాటికాయుతంబు। ఫలితనారంజజంబీరపనసవకుళ।
నారికేళాదితరువితానావృతంబు।నగుచుధరనొప్పుగోల్కొండనగరమొలమి॥

రగడ॥ అదిగడునున్నతమయ్యెడికోటలు- సదనంబగు నచ్చపుపూదోటలు- మాణిక్యంబులమయమగు వేదులు-నానాముల గుతిన్నని బహువీధులు- కడునైష్ఠికతలుగలిగినయాజులు- పుడమిన్ ధర్మముబూనిన రాజులు- భర్మవినిర్మితబహుసౌధంబులు-నిర్మలమణిమందిరయూథంబులు- పచ్చలుగూర్చినబహుతోరణములు- మచ్చికలెసగెడిమదవారణములు-కట్టుందముల గగట్టిన తేరులు- సెట్టనసాములసేర్చినశూరులు-నవరత్నంబులనయమగు మేడలు-కవగూడినపటికంపులగోడలు పటుతరగేహప్రాసాదంబులు-స్ఫుటతరభేరీపుటనాదంబులు- వేలుపు చేడెలవెలగొను వేశ్యలు-శ్రీలకు బేరుంజెన కెడవైశ్యులు- నింములబొడవగునిలహోమంబులు-కమ్మని గృష్ణాగరుధూపంబులు-నిరుపమమాగధనిజగానంబును-గరిమవహించినఘనయానంబులు-విమలోదకములవెలసినబావులు-సమచతురములగు చల్లనితావులు-మహితబలంబులమను సామంతులు-బహువిద్యలనేర్పడిధీమంతులు- నీతులుపతులకు నేర్పెడిమంత్రులు-ద్యూతాదులకును దోడగుతంత్రులు- వంగడిబుష్పములం మెడిబోటులు - సంగతిగలవిటజనములనీటులు- గలిగిధరిత్రిని ఘనతవహించెను-అలకాపురమునకన్నరహించెను॥

క॥ అన్నగర మేలుచుండును। మన్నీలందరును గొలువ మదనసురూపుం।
డన్నిటవెరవదిమైయా। వెన్నుడకోయనుచుజనులు వినుతియొనర్పన్॥

శా॥ తానీషాయను నామధేయములనాతారేశబింబోపమం।బౌనెమ్మోమును గాంచనాంకమును బైపైనీడలం దేర్పగా।జానొప్పేరెదదారహారములు తేజఃప్రాపణీయంబులై।యానందంబొసగంగ సూరిజనమాన్యంబై నసత్కీర్తితోన్॥

క॥ కులమున మ్లేచ్ఛంబెన్నగ। నిలనాతని పుణ్యమెట్టిదో మెరుగుటకున్।
జలజాతాత్మభవాదులు। కలవియె శ్రీరామదేవుగాంచెన్ బ్రీతిన్॥

క॥ఎన్నగ వానీషకున।క్కన్నయుమాదన్నయనగ వనితసురవరుల్।అన్నయుదన్నుడుగడుసం। పన్నులుమంత్రులును నీతిపాలితులరయన్॥ వారికి మేనయల్లుండు.

తోహరా॥ శ్రీమించిన నెలకొండపల్లెలో శిష్టజనులుపొగడగనూ-
కాపాడాబహుగుణసౌజన్యజనితానురాగమతులుఇక్కడవరమునసూ॥ ఇది॥ 3॥

ఆత్రేయసగోత్రంబునకంచర్లాంధ్రార్యుల వంశంబుననూ-
పుత్రుడగుచులింగనమంత్రికి దాబుట్టెనుగోపన్ననసూ॥ ఇది॥౪॥

క॥ భూసురవరుమునియోగియు। బాసురకంచర్లకులజ భవ్యయశుండై।
వాసరపతివంశజచర। ణోపాస్తుడు గోపనయన వర్ణనకెక్కెన్॥

తోహరా॥ పుట్టినపుత్రునిజన్మదినంబున భూసురులందరువేగా-
దిట్టముగాగోపన్నయనుచుబహు దీవెనలొసగిరి బాగా॥ ఇది॥౫॥
ఉపనయనంబునునొనరగనడిపెను యుక్తకాలముననూ-
ఉపముగలదుపుత్రునికని నేర్పిరి యురుశాస్త్రంబులునూ॥ ఇది॥౬॥

గీ॥ శాస్త్రచింతన సేయుచోశాస్త్రవిదులు। బాలరామాయణంబుతాత్ప
ర్యమొప్ప। దనకుజెప్పినరామునిఘనమహిమ। తెల్లదలపోసియుల్లమితల్లడిల్లె॥

వ॥ ఇట్లు దినదినప్రవర్థమానుండై యాదేశ ప్రాయంబున పెద్దలుగానుండు బాలురతోటగూడి రామాయణంబు పారాయణంబు సేయుచు వినువారలకు తాత్పర్యంబు దెలుపుచుండ సీతారాములు డా రామాయణంబామూలాగ్రముగ వినినవారై నేనా రాములతోడ గూడి వనసమొందక పోతినిగదా యాటుల జననమొందియుండిన సుగ్రీవాదివానరులవలె శ్రీరాములకు శేవ సేయుదుగదా అనితనయుభిప్రాయము నుగీర్తనజేయుచున్నారు.

ఆనందభైరవిరాగము - ఏకతాళము.

ఆశపుట్టెనే శ్రీరాములతో హాహా నేపుట్టనైతిని-రఘురాములతో-అయోధ్యనేపుట్టనైతిని-శ్రీరాములతోబుట్టి సేవలుసేయనైతిని శ్రీదశరథనందనుడై-దాశరథిరాముడు-వశిష్ఠుని బాలురతో వరదుడై యాడగ-వనజనాభునకు దాసుడనైనే-భక్తియుక్తిప్రేమతోడ శ్రీరామరామ-సకలసేవలు సలుపుచుమురియుచు- ఆకటా ల్లుతో నాడుకుందుగద- అయోధ్యాపురిలో గజము నెక్క-అచ్యుతుడు రాగాను- నాట్యమాడుచున్నప్పుడు నేనుంచుమందును- విశ్వామిత్రునివెంటబోగా నేబోదును- జనకుడు హారికి- జానకినిపెండ్లిసేయంగా వారిద్దరికి నెత్తిబియ్యము నేదెత్తును-అమ్మకు హారతి కలుమ విడియిత్తును-సరులాటయుత డే నారాయణుడని నేజాటుదును-మనలనురక్షించేమాధవుడు వచ్చెననుచును-మనగతియేమందు- ప్రభు దశరథు నేబంపమాలుదుగద-కైకేయిని నేగాదనంటుగద-రాములకైపోరాజ్యమిత్తుగద-పృథ్వివైదేహ లగపనులుచేతుగద- అడవికిపోగానంటిపోదుగద-గుహునితోగూడుచు కూడిమురుతుగద-నిలిచిదానవులనెత్తిగొందుదుగద-ఖరయుద్ధంబునకొగిలితుగద॥ఆశపు॥౧॥ కనకమృగము రాగాగాంచి తెచ్చెదమంటె-ఓనిర్దయులార అయ్యపాతిర-అమృగముననుదెచ్చెదమ కిత్తుగద-హారసి ననుబోయ్యకుండుగద-అమృగముపెంటదిశమున్ముందంతటంతపోవమున-శశిమణితనశౌర్యముజూపంగ జానకిపణకంగ-ఆరావణుడు సీతమ్మనుచెరబట్టగ-అప్పుడు నేనులైరమ్మకుభయమును దెల్పుదును ఆశ్రీపాదములువట్టి ట్టుకనేమొక్కుదును-హారిదుః ఖములమాపనేదెత్తును-సర్వజ్ఞసూతికి చాలుసకరహామందును-విశ్వములోనందరు నసత్తైయుంపకుండెదు-సురవరులందరుముఖముచూచుచుండిరి-అయ్యోయిదియేమనిఆబ్ధి దాటుటకుయుంత్రుసుగద-విక్రమవంతులనేముచేతునెవ్వరివెపదుము- ఏమరియుండిరి- యీ విషయమెవరు-మ పోయెనువధిరబ్ధి నీడదశరథుని యజ్ఞముచేసెను ఎందుకబుట్టిరి ఈ

లోకమునను-ఎందుకువచ్చిరియీవనమునకును- ఇట్టివరములుగామేలావేడిరి- ఎక్కడిదోచనుయింతటీజాలి॥ఆశ॥౨॥పంపాతీరమునబరిమార్చికబంధుని-యింపుగశబరివిందులుయిష్టముజేసి-యింద్రతనయసూనునిహితవుగావించి- అంజనేయఅంగదముఖ్యాదులు- మంజులవాణీనిమరువకవెతుకగ-వారలతోగూడివెదుకుదుగద వైదేహినిప్రేమతోను- సహాయముగగమ్మి-పంపాలిపోకుమందును-సముద్రమునేదాకలించివేగదుముకుదును- లంకగాల్చిపంకజాక్షినినేసేవింతును-అంగుళ్యమిచ్చిఆమ్మాహరివచ్చెనందును- అవృత్తాంతము హరికివిన్నవింతును-జానకీరామజాగంలెమ్మందును-అపరాధినినేనని- హరికివాహనముఆంజనేయులటు-ఆలక్ష్మణునకుఅంగదరాజట్టు ప్రభురాములనేప్రార్థితునుగద-సేనఁగూడుకచెల్లాడుదుగద-కపులతోవారధిగట్టిషేతుగద-సముద్రుడాయిదిసమయమందుగద- హరిసేనలపనులాదరింతుగద-బలిషుఖులనుగలబలను జూతుగద-శుభరాములతోసొంపుగందుగద॥ ఆశ॥ ౩॥లక్ష్మణాగ్రజనుసేనారావించి లక్ష్మికొఅకుకపులులంకజుట్టంగ- రక్షించెభద్రాద్రిరామదాసుడనై-రణములోరావణుత్రుంతును-ఆక్షణమునరఘువరునప్పుడెనేభిలుతును-మంగకపతివ్రతనుమాధవుకర్పించిమురుతును-ఆప్పవంతుకుఅగ్నిలోజొత్తును ఆపుష్పకమెక్కిహరితోఅయోధ్యకుబోదును-భరతులానందభరితులై వేడుకొనంగ- భోరునవాద్యములుభువనములేనిండిమ్రోయంగ- పట్టాభిషేకముపరమపురుషులుసేవింపంగ- జయములుపాడంగ-రాముతోడలక్ష్మియుండంగ-లక్ష్మణానుజులురమణివిసరగా- వాయుసుతుడుపదవనజములొత్తగ-చేంకిభీనణుడాహాయనగా-ఆదికపులుహరిగోవిందనగా-బ్రహ్మాదులుహంతెబ్రస్తుతించగా శల్లిమారుతకిదండవెయ్యగా-నాతల్లప్పుడునాకువేసుగద-కష్టపడితిననికరుణించునుగద-సీతారాములుసిరులిత్తురుగద॥ఆశ॥౪॥

గీ॥ ఇవ్విధంబునదలచుచునిందిరేశు। పైనిగలిగినచాళితోబాలుడయ్యె।
సర్వశాస్త్రార్థసారవిస్తారమెల్ల। నేర్చిసంతోషజలనిధిదేర్చెజనకు॥

తోహరా॥ ఈగతిజననీ జనకులు పుత్రుని నీతిమంతునిగజేసీ-
వేగమెశ్రీహరినిలయముజెందిరివేరుజన్మములువాసీ॥ ఇది॥ ౭॥
బాల్యమందుశ్రీరామనామమునుభజియించుచుదానుండెక్-
శ్రీలక్ష్మీశునిచరణకమలములచింతయనుఫలముపండెక్॥ ఇది॥ ౮॥

నవరోజురాగము- అటతాళము.

భజరేమానసరామం-భజరేజగదభిరామం॥ భజ॥ కరధృతశరకోదండం-కరితుండాయతభుజదండం॥భజ॥దాశరథేనరసింహం- భజ- దాశరథేసురసింహం॥భజ॥కౌసల్యాబహుభాగ్యం-భజ-మైథిల్యాలోచనయోగ్యం॥భజ॥ అవనతజలజభవేంద్రం భజ అగణితగుణగణసాంద్రం॥ భజ॥ మాయామానవదేహం-ముని-మానసరుచికరగేహం॥భజ॥రూపమదనశతకోటిం-తప-భూపమదనశతకోటిం॥భజ॥శ్యామలజలధరశ్యామం-భజ-సాంబశివాశుత్రితికామం॥ భజ॥ భద్రాచలనిధివాసం-పరి- పాలితశ్రీరామదాసం॥ భజరే॥

ఆనందభైరవిరాగము - చాపుతాళము.

రామనామ మేజీవనము- అన్య-మేమిరామకృపావనమా॥ రా॥ రామ నామసుధామధురముమది- నేమరకభుజియించుమాకిక॥ రా॥ శ్రీల మేలుభయాన కము-రఘు-వీరులీలలేపానకమూ- పాలుమీగడజారు దేనెయు- పాలకన్నా మేలి మైనది॥ రా॥ ౧॥ ఈగసములెల్లనీరసము-రఘు- వీరుకథలెల్లపాయసము- సారెకు మాకుచేరూడె నాకలి-దీరెతృష్ణచల్లానాభళి॥ రా॥ ౨॥ ఘోరభవసింధుతారక ము-హృద-యారివర్గనివారకరము సారమాఘనసారకదళీఫలోరుసౌఖ్యమపార సారము॥ రా॥ ౩॥ సుందరశ్రీరాజములు-రఘు-నందనాంఘ్రిసరోజములు- నెంచి బ్రహ్మానందభావము-నందివిముక్తినింపొందజేసిన॥ రామ॥ భాసమానశుభాకర ము-నిజ-దాసలోకవశీకరము- భూసుతాహితుడైభద్రాద్రిపలవాసుడై రామదా సునేలిన॥ రామ॥ ౪॥

తోహరా॥ గృహపతిధర్మము నెఱపుచు గోపన్నగృహమందున తానుండఁగ-
విహగవాహనుని దాసుండొకఁడు వీరిగృహముదండఁగ॥ ఇది॥ ౯॥
పంచబాణునిజనకుని బాదునంచితమతితోనుండఁగ-
వంచనలేనిమహాత్ముడీతడని యెంచిచెంతనిలుచుండఁగ॥ ఇది॥ ౧౦॥
గోపనముఖమై లక్షణములగను గురుతిడి దాసుడుచూచెఁగ-
గోపననేనీకునొకటిజెప్పెద నోడకుమని చేచూపెఁగ॥ ఇది॥ ౧౧॥

వ॥ చేతులుచూపి గోపన్నను బిలిచి యితనియందు భగవద్భక్త లక్షణంబులుండు టగాంచి నీయందు శాంత్యాది గుణంబులున్న యవి నీకు నఖండ యోగంబును శ్రీరామ చంద్రానుగ్రహంబును గలుగునే దెల్పెదను వినుమని యిట్లనియె.

శ్లో॥ శ్రీరామ రామ రామేతి రమే రామే మనోరమే ।
సహస్రనామ తత్తుల్యం రామనామ వరాననే ॥

వ॥ ఈప్రకారముగా కబీరు దాసుగారు గోపన్నకు రామ నామము నుపదేశిం చుచు నుండుమని రామ మంత్రంబు జెప్పి యథేచ్ఛం జనువాడై.

తోహరా॥ సామగానలోలాయని సొక్కుచు సరగ కబీరుడు వచ్చెనూ-
వేమారుడుగోపన్నయుండెను వేద వేద్యు బాడుచునూ॥ ఇది॥ ౧౨॥
కబీరుదాసులకటాక్షమున తా గాంచె రామనామమునూ-
జపంబు సేయుచు జలజనయనుని చరణ సేవనిత్యమునూ॥ ఇది॥ ౧౩॥

వ॥ గోపన్న కబీరుదాసు సన్నిధిని రామ మంత్ర ప్రభావంబువినియానందించుచుం డెను వలెను

శ్లో॥ జయతుజయతుమంత్రంజన్మసాఫల్యమంత్రం । జననమరణభేదక్లేశ వి చ్ఛేదమంతం। సకలనిగమమంత్రం సర్వశాస్త్రైకమంత్రం । రఘుపతినిజమం

త్రంరామరామేతిమంత్రం। నిఖిలనియమమంత్రంనిత్యతత్త్వాఖ్యమంత్రం । భవకులహారమంత్రం భూమిజాపాణిమంత్రం। పవనజనుతమంత్రం పార్వతీమోక్షమంత్రం। పశుపతినిజమంత్రం పాతుమాంరత్నమంత్రం । ప్రణవనిలయమంత్రం పాణినిర్వాణమంత్రం । ప్రకృతిపురుషమంత్రం బ్రహ్మరుద్రేంద్ర మంత్రం। ప్రకటదురితరాగద్వేష నిర్నాశమంత్రం । రఘుపతినిజమంత్రం రామరామేతి మంత్రం। సంసారసాగరభయాపహవిశ్వమంత్రం।సాక్షాన్ముముక్షుజనసేవిత సిద్ధమంత్రం। సారంగహస్తముఖహస్తనివాసమంత్రం । కైవల్యమంత్రమనిశం భజరామమంత్రమ్॥ ధన్యాసిరాగము-ఆదితాళము.

తారకమంత్రముకోరినదొరికెను ధన్యుడనైతినిఓరన్నా- మీరినకాలుని దూతలపాలిటిమృత్యువయనినమ్ముకయున్న॥ తారక॥మచ్చికతో ఇతరాంతరంబులమాయలలోబడబోకన్నా- హెచ్చుగసూటయెనిమిదితెరువతులెలమితిరుగ పనిలేదన్నా- ముచ్చటగాయాపుణ్యనదులలో మునుగుటపనియేమిటికన్నా- వచ్చెడిపర్వపుదినములలోసుడిపడిపడుటయుమానుకయున్నా॥ తా॥౧॥ఎన్నిజన్మములనెంచిచూచిన ఏకోనారాయణుడన్నా- అన్నిరూపులైయున్నపరాత్ముని ఆమహాత్మునికథవిన్నా-ఎన్నిజన్మములజేసినపాపము ఈజన్మముతోవీడునన్నా- అన్నిటికిదికడసారిజన్మముసత్యముయికపుట్టుటసున్నా॥ తార॥౨॥ నిమ్మలఅంతర్లక్ష్యభావము నిత్యానందముతోనున్నా - కర్మంబులువిడిచి మోక్షసద్గతిని కన్నులనేజూచుచున్నా - ధర్మమోక్షప్రకభద్రాద్రీశుని దనమదిలో నమ్ముకయున్నా- మర్మమునుదెలిసినరామదాసునిమందిరమునకేగుచున్నా॥ తా॥ ౩॥ తోహరా॥ సామజవరదునినామముదలచుచు సర్వముమిథ్యనితలచేక-

కామాదికషడ్వర్గములెల్లను కడువడదోలిచటుసిలిచెక॥ ఇది॥ ౧౪॥

ధన్యాసిరాగము - ఆదితాళము.

శ్రీరామనామమేజిహ్వకుస్థిరమైయున్నది - శ్రీరాములకరుణ లక్ష్మీకరమైయున్నది॥ ఘోరమైనపాతకములుగొట్టెనన్నదిమంము- చేరకుండఆపదలను చెండేమన్నది॥ శ్రీ॥౧॥ దారితెలియనియమదూతలుదరిమేవన్నది శ్రీమన్నారాయణునిదాసులకునదుకైయున్నది॥శ్రీ॥౨॥మాయవాదులపొందుమానుమన్నదీ యీకాయములస్థిరమనితలపోయమన్నదీ॥ శ్రీ॥౩॥ పాయకగురురాయనిబోధబాయకన్నదీ-ఏడజూచినతన్నేడబాయకున్నదీ॥ ౪॥ కామక్రోధ లోభాంకారములమానుమన్నదీ ముదముతోపరస్త్రీలపొందు మోసమన్నదీ॥ శ్రీ॥౫॥ దలవని దుర్విషయవాంఛవిడువుమన్నదీ-నామదిలోహరిభజనసంపత్కరమైయున్నదీ॥

శ్రీ॥౬॥ కోపమని యేటప్రకృతి కొట్టుమన్నదీ - యిపుడు పాపిష్టి వేయసిన దారిజూపేమన్నదీ॥ శ్రీ॥ ౭॥ ఏవుమీర నోరులదోషమెన్నకన్నది - ఈ పాపబంధము లాలపట్టు బట్టుమన్నదీ॥ శ్రీ॥ ౮॥ భక్తిభావన వెలసి మీరు బ్రతుకమన్నది - పరమభక్తుల సేవ జేయుచు ప్రబలుమన్నదీ॥ శ్రీ॥ ౯॥ ముక్తిమార్గమునకిది మూలమన్నది - వరభద్రాచల రామదాసుడన్నదీ॥ శ్రీరామ॥ ౧౦॥

తోహరా॥ దేహపోషణకు నుపయుక్తంబుగ దేవని తావధియించెక్ - సహజముగా చక్కని సుతు నాక్కని సద్గతికేతాగాంచెక్॥ ఇది॥ ౧౫॥ ఉదరపూరణా ణంబునకును దానుంఛవృత్తి మెచ్చించెక్ - ముదమున శ్రీహరిదాసుల గూడుక మోదమలర వర్తించెక్॥ ఇ॥ ౧౬॥ ద్రవ్యమంతటికి దానధర్మముల దారిజూపె గోపన్నా - అవ్యయాత్ముడగు శ్రీరాముల పదమందదల చెబుధులెన్నా॥ ఇది॥ ౧౭॥ పట్టువదలిత నధనమంతయు వ్యయపరచి నిశ్చలుండై - కట్టువస్త్రముల తో నిలబడెకమలాపతి దాసుండయి॥ ఇది॥ ౧౮॥ కన్నవారలాఘనుని లేమిగని కన్నులనీరిడుచుండక్ - వన్నెదిరిగియును మన్ననతో రామన్నను గొలుచుచు నుండక్॥ ఇది॥ ౧౯॥ ఇటువలెనొక యేడిడుములు పొందగ వటుకునవాకతల పొదవెక్ - ఎటకేనియు జని రామోత్సవమున చేచిజ తెత్తుధన మొదవక్॥ ఇది॥ ౨౦॥

నాదనామక్రియరాగము - చాపుతాళము.

శ్రీరామనామం మరువాం మరువాం - సిద్ధయమునికి వెరుబా వెరువాం॥ ౧॥ గోవిందు నేవేళ గొలుతాం గొలుతాం - దేవుని గుణములు దలుతాం దలుతాం॥ శ్రీ॥ ౨॥ విష్ణుకథలు చెవులవిందాం విందాం - వేరెకథలు చెవులమందాం మందాం॥ శ్రీ॥ ౩॥ రామదాసులు మాకు సారాం సారాం - కామదాసులు మాకు దూరాం దూరాం॥ శ్రీ॥ ౪॥ నారాయణుని మేము సంమేం నంమేం - నరులనయిక మేము నంమాం నంమాం॥ శ్రీ॥ ౫॥ మాధవ నామము మరువాం మరువాం - మరియము బాధకు వెరువాం వెరువాం॥ శ్రీ॥ ౬॥ అవనిజపతి సేవ మానాం మానాం - మరియొకజోలం బేమానాం మానాం॥ శ్రీ॥ ౭॥ భద్రగిరీశుని కందాం కందాం - భద్రముతో మనం వుందాం వుందాం॥ శ్రీరామ॥ ౮॥

తోహరా॥ ఐదరుబాములలో మేనమామలు అక్కన మాదనగారు -
సరయూలు తానిమ పద్దమంత్రులై సౌఖ్యముతో నున్నారూ॥ ఇది॥ ౨౧॥
అని యోచించి తావైదర బాదుకు ఆరిగెను యెన్నికతోనూ -
అనయము వారలవలన బాదుషా అధిపుని సముఖమున గనెనూ॥ ఇది॥ ౨౨॥
చూచి తానిషనుసి పాసనమున చూడక్కులకింపొదవక్ -
దాచెసు చుంగులు చుట్టిగ తుమున దనవినయము దెలియక్॥ ఇది॥ ౨౩॥
చూపుమేరలో నుండ వేసుక సుభగచరితుడప్పుడు -
ఏపునననుగు సలాములు చేయుచు నీగతి భూసురుడూ॥ ఇది॥ ౨౪॥
భయభక్తులతో రత్నాంచితమగు పాదుషశక్తుచు జూచి -
రయమొప్పతి వాసీ ముట్టడి రైతువలె నతానిలచి॥ ఇది॥ ౨౫॥
తానీషను గని గోపన్నయు తాచతురత భాషింపా -
మానఘనుని నిరీక్షించి యాతడతి మానియు నుచు నూహింపా॥ ఇది॥ ౨౬॥

గోపనసామర్థ్యమును భయవితరణగుణములు తానిప చెప్పెనెక్ ।
ఏపనియితని యిప్పించుదమనియింపుగ మంత్రులజూచెన్॥ఇది॥ ౨౭॥
బల్లిమడో యాతానప పలుకీబలు జూమంత్రి వేగమునా ।
ఢిల్లీ సంస్థానములో చేరినయెల్ల సరహద్దులలోనా॥ఇది॥ ౨౮॥
భద్రాచలమను తాలూకాముఖంబు ప్రముత హశీల్ పనిగా।
ముద్రనిషానితో హుకుం యిచ్చుము సరావులందును వివేగా- ఇది॥ ౨౯॥
ఇటువలె బల్కిన మంత్రులమాటలకిలపతి సమ్మోదించెన్।
అటు భద్రాచలమునకు బొమ్మనుచును వనీపతి సెలవిచ్చెన్॥ ౩౦॥
అనిన భాగ్యమునకు యానందంబున హరినారాయణయనుచూ।
వినయంబున సెలవంది వెడలెదన మనిచె రామ డనుచూ॥ఇది॥ ౩౧॥

క॥ భద్రాద్రికి నధిపుడవై । భద్రయశుండగుచు ప్రజల బాలించుచు నే ।
చిద్రము లేకను స్థైకము। భద్రంబగ గూర్చిమనుచు బతినియమించెన్॥

తోహరా॥ హుకుం చేకొని గోపనయప్పుడు హంటూహంటిని తారాగా।
ముకుందనిలయంబగు భద్రాచలమును మనుగను గోనె బాగా॥ఇది॥ ౩౨॥

వ॥ ఇట్లు భద్రాచల తాలూకాకు తహశ్శీలు చేయవచ్చును గోపన్న గారా భద్రగిరికి దూరంబునందుండ కాంచి గోపురప్రాకార మంటపాదులను వర్ణించుచున్నారు.

వరాళి రాగము- ఆదితాళము.

అదిగో భద్రాద్రి గౌతమి యిదిగో చూడండి- ముదముతో సీతా ముదిత. లక్ష్మణులు- కలసికొలువగా రఘుపతి యుండెడి॥అది॥ ౧॥ చారుస్వర్ణ ప్రాకార గోపుర ద్వారములను సుందరమైయుండెడి॥అది॥ ౨॥ అనుపమానమై యతిసుందరమై దనరు చక్రము సధగధగ మెరసెడి॥అది॥ ౩॥ కలియుగమందున గల వైకుంఠము నలరుచునున్న దిలయము గ్రమ్ముకుండి॥అది॥ ౪॥ పొన్నల పొగడల పూపొదరిండ్లను చెన్నుమీరిన శృంగారంబగును॥అది॥ ౫॥ శ్రీకరముగ నిల రామదాసుని ప్రాకటముగ బ్రోచే ప్రభువునివాసము॥అదిగో॥ ౬॥

వ॥ ఈప్రకారముగా కోవెల గోపురప్రాకార వైభవంబు చూచుచు భద్రాచలంబు చేరి గౌతమీనదిం గాంచి సేవకులుం దానును స్నానంబు చేసి సీతారామలక్ష్మణుల సేవించి యానందంబు నొంది భద్రగిరిం డిగ్గి తహశ్శీల్ కచ్చేరి ప్రవేశించి కాపులం బిలిపించి యిట్లనియె॥

తోహరా॥ సాలాఖరులో సర్కారు పైకము చక్కగ నదీసుకరండి।
వాలాయము శ్రీరాముల గొలుచుచు వర్ధిల్లిన మేలండి॥ఇది॥ ౩౩॥

ఆసికాష్ఠల పర్షఱకరించిస్థియథిక ప్రీతిబ్రోచునూ।
కనకాంబరధరుసేయుచు ఘనుతెన్నగ మెలగుచునూ॥ఇది॥౩౪॥

క॥ అవనీశునాజ్ఞగొనియు। య్యావనీసురుడుసునీతి నాభద్రగిరిన్। భువి పతిమెచ్చగనేలెను। భవహరశ్రీరామపాదభక్తినిరతుఁడై॥

తోహరా॥ ఎప్పుడీతదేయూతహస్కీల్ పనినిండుండగజను లెన్నా।
ఒప్పగనైకమువసూలుచేసెను ఓర్పుతోడగోపన్నా॥ఇది॥౩౫॥
సర్కారికైకము సాలాఖరులో సర్వముజూరికిపనుపా।
షేర్కానిపాగ్భాక్రేమగల్గి తా వెంపల రగవత్రిగంపా॥ఇది॥౩౬॥
దానధర్మములను ప్రకారంబులదై వభక్తిగోపన్నా।
మానక చేయుచునుండెనప్పుడుమహిలో ప్రజలెన్నా॥ఇది॥౩౭॥

క॥ భూమిసురులెంచ జేగిన। సేవంబునసన్నమిడుసునెమ్మదిలో శ్రీరామార్పణ మనిచేయుచును। ధీమంతుఁడగోపనకవిదిసకరవిభుడై॥ గీ॥ అంతనొక్కనాడు సంతర్పణము సేయ। నవనిసురులు ప్రేమనారగింప। నతని ప్రీతితనయుడందున్నతత్తయ। వాగునందుబడి సవనట జెందె॥ గీ॥ ఆతనిపత్ని సాధ్వియతిరూపసుందరి। యతిసుశీలతనదుపతికి। సేవజేయుచుండు శ్రీరాముడని ప్రీతి। నిలయునీడుగాదు నెంమిజూడ॥ గీ॥ అవనిసురులుగుడుచు సంబాళపతితోడ। దెలుపరాదటంచు దెంపుమీఱ। మరణమైనసుతుని మఱుగునబడనైచి। పిదప దెలిపెదనని ప్రియునకెలమి॥ వ॥ ఇవ్విధంబున దైవగతింజెందిన కుమారుని జూచి భగవద్భక్తుండగుట వివేకదృష్టి చేధైర్యంబవలంబించి భగవద్భక్తులకు రామచంద్రభూపాలుండు రాజగుటంజేసి రామరాజ్యంబుననొక విప్రనిపుత్రుండు పంచత్వంబునొందిన నాబ్రాహ్మణుండా చిత్రశవంబు నెత్తుకొని రామచంద్ర ప్రభునాస్థానమంటపంబునకెదురనైచి రాభద్రా పుత్రమరణశోకాతురుని నొరనాలింపుమని మొరలిడినవాని మొర నాలించివిప్రవంతునింజేసెనని పురాణంబుల వింటినదినిజంబైన నావిప్రునేలబ్రతికింపదని దుఃఖంబునూనిగోపన్న పుత్రకళేబరంబునభుజంబునకైనిడికొని యాచిన్నవానిబ్రతికింపరమారమణుండుండ చింతయేలయని కీర్తనంబుచేయుచున్నాడు॥ శా॥ మందాగస్థలహేమరత్నమయ సద్యద్యోతసత్పుష్పకం। బందునైజసభాసుభాసనమునందాసీనుడైవానిస। ద్బృందాసాధిపలక్ష్మణాన్వితుడునై పృథ్వీసుతాయుక్తుడైకుందేందీవర వర్ణుడా రఘువరుంగంజాక్షు సేవించెదన్॥

నాథనామక్రియరాగము- ఏకతాళము.

కోదండరామ కోదండరామ కోదండరామ కోదండరామ॥ నీదండ నాకునీవెందు బోకు। వాదేలనీకువద్దుపరాకు॥కో॥౧॥ శ్రీరామమమ్ము చేపట్టుకొమ్ము ఆదుకోరమ్ము ఆరోగ్యమిమ్ము॥ కో॥ ౨॥ జయరఘువీర జగదేకశూర భయవనివారభక్తమందార॥ కో॥ ౩॥

మణిమయభూషమంజులభాష। రణవిజయభూషరమణీయవేష॥ కో॥౪॥ ఏల కావయ్యావేమంటినయ్యా। పాలించవయ్యా ప్రౌఢిగనవయ్యా॥కో॥౫॥ తల్లివినీవె తండ్రివినీవె। దాతయునీవెదైవమునీవె॥ కో॥ ౬॥ అచ్యుతకుండలామలగండ। సద్భుజదండసమరప్రచండ॥ కో॥ ౭॥ సరసిజనేత్రసౌందర్యగాత్రపరమపవిత్రభవ్యచరిత్ర॥ కో॥ ౮॥ ఏబుద్ధివీడువెఱుగనివాడు। పాపడువీడుబడలియున్నాడు॥ కో॥ ౯॥ పాపనులేపిప్రజలనుగల్పి। యాపదబాపియాటుప్రీతిజూపి॥ కో॥౧౦॥ నందునచిన్నవాడెందఱున్న - మందమౌలగన్నమాయన్నవన్న॥ కో॥ ౧౧॥ ఎవరుమీతోటిఎవరుమీపాటి - రారుమీపాటిరాజులమేటి॥ కో॥ ౧౨॥ దశరథబాలధాసానుకూల- దశముఖకాలధరణీశపాల॥కో॥౧౩॥ మారుతభీమమాల్యాభిరామ। కల్యాణనామకారుణ్యధామ॥ కో॥ ౧౪॥ మంజులభామ మణిమయభూష - కుంజరపోషకువలయవేష॥కో॥౧౫॥ పుట్టించనీవెపోషించనీవేఫలమియ్యనీవెభాగ్యమునీవే॥ కో॥ ౧౬॥ శరణన్నచోటక్షమసేయమాట బిరుదునీదొటవెరిగున్నమాట॥ కో॥ ౧౭॥ రామయ్యవీనిరక్షింతుగాని- సేవజేసెదనీసుతుడగనుగాని॥ కో॥ ౧౮॥ మురళీవిలోలమునిజనపాల-తుంబసేవనమాలతుంబురలోల॥కో॥౧౯॥ పావనభంగరమణీమయపాంగ-పావనలింగపాదాబ్జభృంగ॥కో॥౨౦॥మందారహారమన్మథాకార- మందరోద్ధారమాత్రికహార॥ కో॥ ౨౧॥ వందనమయ్యావాదేలనయ్యాదండనజెయ్యతగదుమీకయ్యా॥ కో॥౨౨॥లాలితహాసలక్ష్మీవిలాస-పాలితదాసభద్రాద్రివాస॥ కో॥ ౨౩॥ శ్రీవిజయరామశ్రీతులసీదామ-పావననామభద్రాద్రిరామ॥కో॥ ౨౪॥

వ॥ఇవ్విధంబునరామచంద్రుదేవునిస్తుతించుచుతనబ్బాలుండుశ్రీరామప్రసాదంబుననిద్రించువాండువేలొన్న తెఱంగునబునర్జీవితుండైనంజూచి పరమానందంబునొంది శ్రీరామభజనంబుసేయుచు.

తోహరా॥ ఇక్లుబిహారింప్రచుఇంవుతోనుండెను అలభద్రాచలమనచునూ।
అటుతర్వాతార్లతులవరహాలనురేఖజానాలోనూ॥ఇది॥ ౩౭॥
అప్పుడుశ్రీభద్రాచలరాములహర్షముతోసేవించెన్।
మప్పిరిగానిశ్రీపాదపద్మములుముదమలరగధ్యానించెన్॥ఇది॥ ౩౮॥

రేగుప్తిరాగము- రూపకతాళము.

వందేవిష్ణుం దేవమదేవస్థితుహేతుంత్వామధ్యాత్మజ్ఞాని భిరంతర్హృదిభావ్యమ్॥ హేయాహేయద్వంద్వవిహీనం పరమేకంసత్తామాత్రం సర్వహృదిస్థందృశిరూపమ్॥ వ॥ ౧॥ ప్రాణాపానౌనిశ్చయబుద్ధ్యాహృదిరుద్ధ్వాత్యాసర్వంసంశయబంధంవిషయౌఘాన్। పశ్యంతీశంయంగపమోహాయత

ఘు స్తం వందే రామం రత్నకిరీటం రవిభాసమ్॥ వం॥ ౨॥ మాయాతీతం మాధవ
మాద్యం జగదాధ్యం నిత్యానందం। మోహవినాశం మునివంద్యం యోగిధ్యేయం
యోగవిధానం పరిపూర్ణం వందే రామం రంజితలోకం రమణీయమ్॥ వం॥ ౩॥
భావాభావప్రత్యయహీనం భవముఖ్యైర్యోగాసక్తైరర్చితపాదాంబుజయు
గ్మం। నిత్యం శుద్ధం బుద్ధమనంతం ప్రణవాఖ్యం వందే రామం వీరమశేషాసురదా
వమ్॥ వం॥ ౪॥ త్వం మే నాథో నాథిత కార్యాఖిలకారీ మానాతీతో మాధవరూ
పోఖిలధారీ। భక్త్యాగమ్యో భావితరూపో భవహారీ యోగాభ్యాసైర్భావిత
చేతస్సహభావీ॥ ౫॥ త్వామాద్యంతం లోకతతీనాం పరమీశం లోకాతీతం
లౌకికమానైరధిగమ్యమ్। భక్తిశ్రద్ధాభావసమేతైర్భజనీయం వందే రామం సుం
దరమిందీవరనీలమ్॥వం॥౬॥ కోలాజ్ఞాతుం త్వామతిమానం గతమానం మానా
సక్తో మాధవశక్తో యం మాద్యమ్। బృందారణ్యే వందితబృందారకబృందం వం
దే రామం భవముఖవంద్యం సుఖకందమ్॥ వం॥ ౭॥ నానాశాస్త్రైర్వేదకదం
బైః ప్రతిపాద్యం నిత్యానందం నిర్విషయజ్ఞానమనాదిమ్। మత్సేవార్థం మానుష
భావం ప్రతిపన్నం వందే రామం మరకతవర్ణం మథురేశమ్॥ వందే॥

తోహరా॥ జగధీశునియిట్లుభజియించితనజన్మసాఫల్యముకాంచెన్।
తగునీసన్నిధిజీర్ణోద్ధారణతా జేసెదననితలచెన్॥ఇది॥౩౯॥
ఒక్కదినంబునదనగృహంబునకునానరగకాపులబిలచి।
వెక్కసపడకనువినుడదెల్పెదనువేరుగదలపకనిలిచి॥ఇది॥౪౦॥
ఎన్నిదినంబులుబ్రతికినమరణమునున్నయగుటలేదా।
పన్నగశ్రీవారిపదములుగొలిచినగ్రన్ననటుగాదా॥ఇది॥౪౧॥
చేమపలచితినిరామునికోవెలజీర్ణోద్ధారణమేనూ।
పాయకమీరలుప్రక్కబలముగాప్రబలుడుకార్యములోనూ॥ఇది॥౪౨॥
అనవినికాపులుహర్షమునొంది చుహరిభక్తునకిట్లనిరి।
మ:వి:నుడుమీమర్జీచొప్పునమనగదలతుమనిరి॥ఇది॥౪౩॥
ఆమాటలువినియానందమునవప్పుడెశిల్పులబిలిచెన్।
కామాటలుగొనికడువేగంబునకార్యముప్రారంభించెన్॥ఇది॥౪౪॥
రామరామతానీవద్రవ్యమీరాత్రినిల్వయార్లక్షల్।
భీమవినుతనీకైవ్రయపరచినస్వామికిందునేశిక్షల్॥ఇది॥౪౫॥
దేహమనిత్యంబనితానెంచుధీరతగానూహించెన్।
సాహసమునతానిమ్పైకమునుసతగునతావ్రయపరిచెన్॥ఇది॥౪౬॥

వ॥ మరణకాలంబున నొకటియు తనవెంటరాదుగాన జీవనకాలమం
దే భగవత్కైంకర్యములజేయవలయునని రామదాసుగారు తలంచుచున్నారు.॥

సాధనామక్రియ రాగము - ఆదితాళము.

పోవ్వేటప్పుడు వెంటరాదు ఒకవ్వీసపైకైనను - వెయ్యారులు దాచకొ
వేరర్థులకియ్యలేనిలోభికయ్యయో ॥ పో ॥ ఇచ్చినమాత్రము ఇచ్చును దైవము
హెచ్చడిగిన రాదు - వచ్చేటప్పుడు వెంటనేమైన తెచ్చుక రాలేదు - హెచ్చుగ
ఇది తెలియని పామరులు దురాశలో తగులుకొని - యిచ్చటసార్జించినధన మెచ్చ
టికుత్తుక పోవ్వేరయ్యయో ॥ పో ॥ తనురత్నకైవములాలములను ధనములు
దాచే రుతనువ్వులు మలభాండములస్థిరమనితలచి కానలేరు - తలతు రుదారలుప
శుపుత్రాదులు - తమవనిభ్రమసేము - తనవారెవకరడతానెవరడనోత - నువ్వువి
డిచియీజీవుడు ఒంటిగ ॥ పో ॥ ఇరవుగతొలిజన్మంబుల పేదలకియ్యలేసిదోషముల -
ధీరిపము తెత్తైవారుదలంచుట తెలిసితెలియరేక - పరులకుపలి భిక్షముల పెట్టని
పరమలోభులిలనూ - ధరలో వెంకటవితలుని దలచక ధనకాంధమునదగిలి
యీజీవుడు ॥ పో వ్వే ॥

వ॥ ఈప్రకారముగా తలచి గోపన్నగారు ఏమి చేయుచున్నారనిన.

కల్యాణిరాగము - ఆదితాళము.

కైంకర్యముచేసెను రామదాసు - కైంకర్యముచేసెను - కైంకర్యముచేసెగా కు
త్- స్థకులునకు - సంకటహరణా సర్వాత్మయని మ్రొక్కి ॥ కైంక ॥ శ్రీకరమగు రాజితమణి
శాలల - ప్రాకారంబులిబహుమరపట్టులు - మంజులతరమగు మధిమంటపముల - కంజరాగ
మణికలితాంగణములదాక చక్య కాంచనకూటంబులనాకాశంబునునంటెడుతేరుల గోపు
రముమెరసెడి గోపురవితతుల - దీపి చుచువిత్తర్దికల బెడంగుల తళుకుగులుకు పగడంపుగంబ
ములకలుపడంబులను గలగలవడమును - రంగగుమత్స్యపురంగవల్లి కలశృంగారములగుచి
త్రవాళికల - మకరతోరణసమాజంబుల మణిముకురతోరణసమూహంబులకడు - ఘగఘ
గవలచెడుపూచప్పరముల - నగరుసాపనులన్నాలవట్టముల మెరసెడిరీతిని మేలిమిగాగ
ను ॥ కైం ॥ ధారాళములగు ధ్వజబంధముల - చారురత్నకాంచనశిఖరంబుల - గమగమ
యనివెడుగంధవాసనల - ఘుమఘుమయనుబలుకుంకుమరసముల - ఘణఘణయనుఘంటల
తలవెల - ఢణఢణయని సెడుమృదంగవాద్యముల - మిసమిసమెరసెడి మేలిమగోడల - కనక
మయంబగు గరుడధ్వజములు - రామరామయను రామశుకంబుల - వేమరుపొగడెడు విబుధ
గణంబుల పొసగమ్రోయు తంబురులరవంబుల - కొసరియాడుభక్తులన్నృత్యంబుల తైనతే
యనుసుఖవాహనచయములన్ పూని శంఖుదుందుభివాద్యమ్ముల - మెరసెడిరీతిని మేలిమిగాగ
ను ॥ కైం ॥ వెల్లగొడుగులన వి-జామరముల - మల్లెలమొల్లలమంచివాసనల - కిల్లనగ్రొవి

గభీరస్వరముల- ఝల్లనిధకార్జయనాదంబులపల్లవపాణులపాటలనాటుల- సల్లలితోత్పలసయపరిమళముల- వనమాలాసంపత్సౌరభముల - ఘనతులసీవనగణగంధంబుల। రామభజనసంరావోత్కారముల। రామతీర్థసారసములతావుల- రామస్మరణలరవమధురంబుల- రామభద్రవిగ్రహదర్శనముల హనుమద్గజవాహనములఘనముల- ననుపమశృంగారానందంబులరమణభద్రగిరిరామాలయ మత్యమలానందంబై ధరలోపల- మెరసెడిరీతి నిమేలిమిగాగను॥ కైంకర్యము॥

తో॥ గర్భగృహప్రాకారమంటపాల్ కట్టించెసుకడుబాగా।

నిర్భయుడైయార్లతులవరహాల్ నెమ్మదిసెలవటుకాగా॥ ఇది॥ ౮౭॥

కరుమజేసికోవెలలాగాగలకైంకర్యముచేసెక ।

గురుతరముగతనకోర్కెదీరెననికడువడియానందించెక॥ఇది॥ ౮౮॥

వ॥ గోపన్నభద్రాచలమందు గోపుర ప్రాకారమంటపాది కైంకర్యములుజేసి శ్రీరామచంద్రస్వామినిసేవించియానందించెనటమొటువలెను.

మోహనరాగము- చాపుతాళము.

వందేరఘురామా- శుభనామ- శుభనామతులసీదళదామాభిరామా- శ్రీరామా కనకమణిమయహారాసుకుమారా- సుకుమార-పత్రిరథమహిపకుమారా - సువిహారా అతిశూరా। భూధరధీరా। కల్మషదూరా। పాలితవారణ తారణకారణమదహరణ। రఘువీరా। రఘువీరనీరదాభవిమలశరీరా। నిర్వికారా॥ వందే॥ వందితయమినిమేష। సత్యభాషాసత్యభాష। సీతాననపంకజపూషా। బుధతో[illegible]లితదోష। సజ్జనపోషమానుషవేష సంగరభీషణభూషణయూషణశోషణనిపతోషా। రత్నభూషా।రత్నభూషసురాంభోజ। కుంజప్రత్యూషసుమవాసా॥వందే॥కుంతలజితనీలా । భక్తసాలసురద్వేషపటువిశాలావరశీలాకనలేచేలా। కీరకపాలా। మానుషలీలా। తాసవచాలక। తావకసేవకసురనాలా। భూపాలా। భూపాలకౌస్తుభవనమాల।విశాల॥ శుకపాలా॥ వందె॥ ధరణీజసత్కళత్రానుచరిత్రా।సుచరిత్రమునిస్తోత్రా।హృదయాబ్జమిత్రా।సత్పవిత్రా।త్రిశిరజైత్రాసితరజనేత్రరాచిరగాత్రా విపులశాత్రవభేరదకైరవపదమిత్రా। అజపవిత్రా। అజపవిత్రభీషణవరభృతజైత్రా। అమరత్రా॥ వం॥ భూసురకల్పవృక్ష । సత్కూటాక్ష సత్కూటాక్ష వీరాభీమదేహార్యక్షా । మృదుపక్షాపరుకహాక్షానిజరూనాక్ష । శత్రువిపక్షా । సువక్షణ। వీక్షణశిక్షణ। దాక్షిణ। రామదాసాభద్రాద్రీశా అహోరామదాసా । భద్రాద్రీశా॥ వందే॥

వ॥ మరిన్నేమనివతిశంపుచున్నారనిన.

వరాళిరాగము - రూపకతాళము.

ఎంతోమహానుభావుడవు।నీవుఎంతోచక్కనిదేవుడవు॥వింతలునీవుచేసి తిచిలోకమందుసంతతభద్రాద్రీస్వామిరామచంద్ర॥ఎం॥ తొలివేల్పుజాంబవం

తుసి జేసినావు। మలివేల్పు పవనుజుగా జేసినావు। వెలయ సూర్యసుగ్రీవుగ జేసినావు అల సర్వసురుల కోతుల జేసినావు॥ ఎం॥ కారణ శ్రీసీతగ జేసినావు। గరిమ శేషుని లక్ష్మణుని జేసినావు। ఆ రెంటిని భరతశత్రుఘ్నుల జేసినావు। నారాయణనీవు నరుడవైనావు॥ ఎం॥ రాతికి ప్రాణము రప్పించినావు। నాతి వెంగిలి కానందించినావు కోతిమూకల నెల్ల కొలిపించినావు। నీటిపై కొండల నిల్పించినావు॥ ఎం॥ లంకపై దండెత్తి లగ్గకెక్కినావు రావణకుంభకర్ణు ద్రుంచినావు। పంకజాక్షి సీతను పాలించినావు లంకేశు దివ్యపుష్పక మెక్కినావు॥ ఎం॥ పరగ నయోధ్యకు బరతెంచినావు పట్టాభిషిక్తుడవై పాలించినావు। భద్రగిరియందు వసియించినావు। ధరలో రామదాసు దయనేలినావు॥ ఎంతో మహాను॥

తో హ దా॥ కొందరు పురజనులప్పుడు కోవెల కొత్తనాయెనని చూడ।
అందరు సంతసమందిరి గోపన నతిధార్మికుడనియా॥ ఇది॥ ౪౯॥
హితులాప్తులు తనకైన వారలు ఎంతో యోచన సేయ।
మతిలో సర్కార్ పైకము సుచనణు మాత్రమెంచ లేరాయె॥ ఇది॥ ౫౦॥
సర్కార్ పైకము చెలవు సేయుటిది సరిగాదనియెవరన్నా।
ఆక్కాకులుండ గురఘుపతి నాకొకయల్పము రానియడన్నా॥ ఇది॥ ౫౧॥

వ॥ గోపన్నగారి హరిభక్తులు సరాకరు పైకము వ్రయము చేయుటచే నాపత్తు సంభవించుననిన శ్రీరామచంద్రుల నమ్మినవారల కాపద గలుగదని చెప్పుచున్నారు॥

ఉ॥ హాళిని దాటకన్ దుమిమియాగము గాచి యహల్య బ్రోచి సీ। తాలలన స్వరించి రణదర్పిత రావణకుంభకర్ణముఖ్యాళి వధించి రాజ్యము నయంబుగ నేలిన రామచంద్రభూ। పాలుడు రంగ కాయుమన పాలగలండు విచారమేటికిన్॥

నాదనామక్రియ రాగము- ఆదితాళము.

తక్కువేమి మనకూ। రాముడొక్కడుండువరకూ॥ పక్కతోడుగా భగవంతుడు మనుచక్రధారియై చెంతనుండగ- తక్కు- ముచ్చసోమకుని మునుజంపిన యా మత్స్యమూర్తి మన పక్షమునుండగ- తక్కు- సురలకొఱకు మందరగిరి మోచిన। కూర్మావతారుని కృపగలిగుండగ- తక్కు- దురాత్మ హిరణ్యాక్షు ద్రుంచిన వరాహమూర్తి మనవాడై యుండగ- తక్కు- హిరణ్యకశిపుని యిరుచెక్కలుగా బరచిన నరహరి పక్కనుండగ- తక్కు- భూమిస్వర్గమున పొందుగ గోలిచిన వామనుడు మనవాడై యుండగ- తక్కు- ధరలో క్షత్రియులను దండించిన। పరశురాముడు మనపాలిటనుండగ- తక్కు- దశగ్రీవుమును దండించిన యా దశరథరాముని దయగలిగుండగ- తక్కు- ఇలలో యాదవకులమందు ద

యించి। బలరాముడును నబలిమైయుండగ - తనకు - దుష్టకంసునిద్రుంచినట్టి శ్రీకృష్ణుండును నపైకృపగలిగుండగ - తనకు - కలియుగాంత్యమునగలిగెడు దైవము కల్కిమూర్తిమయముగాచియుండగ - తనకు - నారాయణదాసులగాచెడి శ్రీమన్నారాయణుని నెరనమ్మియుండగ - తనకు॥

తోహరా॥ బ్రహ్మోత్సవములు బ్రహ్మగ్రామని భాగవతుడు చేయించన్।
బ్రహ్మజనకపదమందుసునీ గోపన్నయనుచు ప్రజతెంచన్॥ఇది॥౫౨॥
ఈగతిభద్రాచలమున గోపన్న యోగభోగములనుండన్।
త్యాగభోగములసిరుల జెలగుమాదన్నగారు గోల్కొండన్॥ఇది॥౫౩॥
అలగోల్కొండదివానులప్పుడు లెక్కలుతనకీలటు సేయన్।
చిఱుకార్లక్షలపైకము భద్రాచలమున నిలిచినదాయెన్॥ఇది॥౫౪॥
కలకచెంది మాదన్నగారు అక్కన్నగారికిది దెల్పన్।
అలగోపన్నకు ఇది దెల్పగనాశయాప్తుని వేగటుపనిచెన్॥ఇది॥౫౫॥

వ॥ ఈప్రకారంబున అక్కన్నగారియొద్దనుండి వచ్చిన పరమాప్తుండు గోపన్నగారితో గోల్కొండలో చేసిన తాలూకాలెక్కలు తనికీసేయగా మీతాలూకాకిస్తీ ఆరులక్షలపైకము నిల్వయేర్పడె తానీషాకు తెలియచేయక మిమ్మును దుఱెలియజేయుమనె అక్కన్నగారు జెప్పిన వాక్యంబులు వినుమని యిట్లనియె॥ క॥ అన్నా ద్రవ్యము బంపక। యన్నానికనృపతితోడ నార్జితముగ నే విన్నపము జేతునని యు। క్కన్నయు దెల్పమనె నన్న నటుల నియెన్॥ క॥ శ్రీరాములకైంకర్యం। బారూఢిగ జేసి భద్రనగమందున మీ। కారుణ్యకటాక్షమునన్ ధీరుండవై యున్నవాండ వేదేనమదిలోన్॥ క॥ రాములకటాక్షవీక్షణ। మామోదముగాంగనున్న రలేకను మీభూమీశునికృపవేమిని భూమీశునికృపయు లేదు భూతలమందున్॥ క॥ అనియిటుల జెప్పువారలు। వినియాశ్చర్యంబునొంది వెసజని చటన్। గనియామంత్రులతోడను। వినిసీ తెలుగు జెప్పి రధికవిశదముగాగన్॥ క॥ శ్రీరామరామయనవే। తారక శ్రీరామనామసారము గ్రోలన్। రారారామాయని వే। మారును బిల్చుచును నటైమైచామిటుచున్॥ వ॥ ఇవ్విధంబున బల్కిన గోపన్న వాక్యంబులను నడతయును జెప్పగా విని వారు దీనాననులై యుండిరంత నిశ్చేష్ట గోపన్నగారితోడ తమవారు అనేకవిధంబుల గా పండలించి సర్కారుపైకము వ్యయమైనందుకు రాజాజ్ఞకలోబడక తప్పదెట్లనో విచారించుకొమ్మని చెప్పినవిని॥

తోహరా॥ ఆతమవారలు నాడెడిపలుకులనాలకించి యోంచకనూ।
మనమున రాముని మరువక యుండెను మానఘనుల పొగడగనూ॥ఇది॥౫౬॥

ఉ॥ నమ్మితి రామచంద్రపది - మ్మితి రాజకులేంద్రమేలుగా। నమ్మితి కీర్తిసాంద్రకటమ్ము నమ్మితి దాసచకోరచంద్రనా। దమ్మిక లేమిజేసెదవొనమ్మగనర్హులుగానివారల। నమ్మినయాందయాబ్ధివననమ్మితి నిన్ను దిజాసపతీ॥

నాదనామక్రియరాగము- ఆదితాళము.

ఏతీరుగ ననుదయజూచెదవో యినవంశోత్తమ రామా। నాతరమా భవసాగరమీదను పశివదళేక్షణ రామా॥ఏ॥ శ్రీరఘునందన సీతారమణా శ్రితజనపోషక రామా। కారుణ్యాలయ భక్తవరద నను కన్నది కాచుట రామా॥ఏ॥ మురిపముతో నాస్వామివి నీవని ముందుగ దెల్పితి రామా। మరువక నాకభిమానముంచు నీమరుగుజొచ్చితిని రామా॥ క్రూరకర్మములు నేరక జేసితి నేరములెంచకు రామా దారిద్ర్యము పరిహారము సేయవె దైవశిఖామణి రామా॥ గురుడవు నామదిదైవము నీవని యురుశాస్త్రంబులు రామా। గురుదైవంబని యెరుగక తిరిగెడు క్రూరుడనైతిని రామా॥ఏ॥ తాండవమున అఖిలాండకోటి బ్రహ్మాండనాయకా రామా బంధనమున నీనామము దలచిన బ్రహ్మానందము రామా॥వాసవకమలభవాసురవందిత వారబంధన రామా। భాసురవర సద్గుణములుగల్గిన భద్రాద్రీశ్వర రామా॥ఏ। వాసవనుత రామదాసపోషకా వందనమయోధ్య రామా। దాసార్చిత మాకభయమొసంగవే దైవశిఖామణి రామా॥ఏ॥

తోహరా॥ అప్పుడు పాచ్ఛాకొలువున నాయా తాలూకాల్ సహజముగా।
ఒప్పుగ పైకము వచ్చెనె యని తన ఉద్యోగస్థుల నడుగా॥ఇది॥ ౫౭॥
అన్ని తాలూకాల్ పైకము వచ్చెను అని యిచ్చిరి తమ లెక్క।
వ॥ ఇవ్విధంబున రాములంగూర్చి స్తుతింపుచుండ నాభక్తపరాధీనుండగు రాముండు దాసునికత్యశ్యుండయి యాచోరులందరును పారిచన రామదాసు గారిని రామానుగ్రహంబనిదలంచి నన్నురక్షించి నావంటిదయాళులెవ్వరు న్నామీ యనిస్తోత్రము సేయుచున్నారు॥ నాదనామక్రియ-ఏక. రాముడేగల డు। నాపాలిశ్రీరాముడేగలడు॥ రాముడార్తివిరాముడాహవభీముడానంద ధాముడైన శ్రీ॥ రా॥ నల్లనిరూపు। దాసులనేలుచల్లనిచూపు। యుల్లమునరంజిల్ల గృపవేదజల్లుచులిఅసిల్లుసీతా॥ రా॥ తమ్ముడును తాను। విల్లంబులు దాల్చిదయ తోను-గ్రమ్మి యిరుపార్శ్వమ్ములను జేరి నెమ్మినీకు భయములేదను॥ రా॥ మీరుంచినరు వ్వుజిగిముడివిడిజారుసిగవువ్వుసౌరుగులుకు బంగారుతమ్ములగేరుపదముల దా రినను జేరు॥ రా॥ కంటుసేయకను। రామదాసుజంటబాయకను- వెంటనంటిఏ వే ళకృపతో కంటికి రెప్పగాచుగతిబ్రోచు॥ రాముడే॥ వ॥ మరిన్నేమని వేడుకొనుచు న్నారు॥ సావేరి రాగము-ఆదితాళము. ప్రత్యక్షముగాను-యీవేళ। బతి కించితివయ్యా-సత్యముసత్యమునీవే నాదైవముసదయ రామచంద్ర వార్ధుప్పను చీకటిలో। వానరఝరఝరగురియగను। యిమ్ముగసొమ్ములనిమ్మనికత్తి గ్రుచ్చ్మదల చగాను సొమ్మసిల్లుచును। నాచిత్తముసొలసిఝల్లుమనగా। నమ్మదగిననాదైవ మునీవని-నమ్మినందుకీపుడు॥ ప్రత్య॥౧॥ ఉబ్బిలోదారి। వెరుకతబ్బిబ్బగనడుపగ నూ। అబ్బురముగ నాకుచోరులుముందుగనపడియొరదీయగొబ్బున వస్త్రము చేనాపై దెబ్బవేయరాగా। అబ్బా యనక శ్రీరామా యని నే శరణంటినియపుడ.॥ ప్ర॥ అంతన పెహావింతా చోరునిరంతు వెంట ఏంతా॥ పంతము చెడ యాచోరు లు పారిరి। పరమపురుషస్వామీ అంతట వేగమున। నేను సుంత భయము లేక। దంతి రక్షకా దాసపోషకా। దయతేదాస్వామీ॥ ప్రత్యక్షముగ॥ ౩॥ వ॥ ఇవ్విధంబు నం బరమసంతోషభరితుండై యానందనృత్యంబు సలుపుచు భక్తిపరవశంబున రాములంబొగడుచు భద్రాద్రియందు ప్రవేశించి గౌతమీస్నానంబు గావించి యా గిరిశిఖరంబున వసించి జనులకు నిష్టఫలంబులనొసకూర్చు సీతా రాములం లంచియిట్లనుచున్నారు॥ కాంభోజి-ఆది. బహుకాలమునకు శ్రీభద్రాచ లేశునకు పాదసేవకుండనైతి॥ అహాహా నాజన్మసఫలంబాయె నేటికి అనుమా .న

ముౘవీరేఃకనూ॥బ॥తల్లిగర్భమున నంగ మలమూత్రములవలననిగి దరదఃపైెం్ర
చితి।కల్లలాడుచుపాపకర్మములకొడిగట్టితిమతి పాళుచే ప్రసుడంయుసు।బహు॥
కోపుడనుపాపుడ తుగుణహీనుడను నేకూ్రుడనుకుకృష్ణ దనహా। ... కరవ
స్మరింపవలచెశ్రీరామచంద్రుడు నొరేకూరముకను ॥బహు॥ అఖిలలోకంబు
లకునాధారమైయున్నయావిష్ణుసహోత్తముండూసఖినాతో నాడున్నసవయు
మందునజేరి।సన్నుతుల సేయగలిగేతొలిగె।బహు॥ రామదాసునిచేలంకొలతడు
శ్రీభద్రాద్రిధామువైయుదయించిరిచేమి కొందుపలుమనకు వెరుగలుగగ
జేసె।నేహ్యాంబులితరవెల్లా॥కల్లా బహుంకాలు॥వ॥ ఇవ్విధంబునసంతోషించుచు
మరియునారాముల నేమనికొనియాడుచున్నారు॥ కన్నడ-చాపు.
హరిహరి రామనన్నరమరచూడకు। సరతమునీనామస్మరణయేమరనుహరిదశ
రధనందనదశముఖమర్దనపశుపతిరంజనపాపవిమోచన॥హరి॥మణియమభూ
షణమంజులభాషణ।రణజయభీషణరఘుకులపోషణ॥హరి॥ పతితపావనరామ
భద్రశైలధామసతతమురామదాసుడనికనేలుహరి రామనన్నరమరచూడకు॥
వ॥ అనిఇవ్విధంబునస్తుతింపుచు రామదాసుగారు యున్నిదినంబులనుం
డినిన్నాశ్రయించియున్నావాగానసీదర్శనంబిమ్మనికీర్తనంబుచేయుచున్నారు।

అసావేరరాగము- ఏకతాళము.

రామనీముద్దుమోముజూపరా సుందర॥రామా॥ నీముద్దుమోము జూప
రారామాభద్రాచలధామ తారకనామా ॥ రామ ॥ నీముద్దుమోము నేగంటి
గా। నిన్నుచాలానెరనమ్మియున్నానుగా నేనితరదైవముల వేడబోనుగా పిడువ
నిబిగుటుగట్టుకొన్ననిన్నెగానిఒట్టుబెట్టుకొంటినివా స్ఫులకుప్పవంటి॥ రామా॥
మురిపెంపుకొప్పుబిగివీడగా। అణిముత్యాలసరులల్లాడగా। లేమితెరపైనదు
మునసియాడగా। అట్టెబిరబిరవచ్చిమీపినతల్లిసుమిత్ర-స్థిరముగకస్తూరితిలకము
దిద్దిపట్టి॥ రా॥ డాలైనవల్లెవాటుసులరగా। యింద్రనీలాలగుత్తిప్రసోంపు
గులరగా। నిట్లుహేమాద్రి బ్రహ్మమునిపలరగా। చిన్నబాలుడవైనట్టి
జాబిల్లికూనవంటి॥ రామ॥ ముకురనముత్యామింపుమీరగా। నసుచెకుర
టద్దముముద్దుగులరగాచనముకురనపాలధారలొలరగా। పేరిమిమికురట
ముగవచ్చిమీతల్లికౌసల్యఅకురనజేర్చినెలబాలుబూపినయట్టి॥రామా॥ముద్దుగ
దురయింబొందగా। మోదమందించుచులాలింపగాముద్దులన్నారమ్మారిదీవింప
గా।సురలుపెన్నుడేరాముడనిపినుతించిభద్రాద్రి। చెన్నుడవైనట్టిచిన్నారిబా
లుడ ॥ రామా ॥

వ।ఈతీరునస్తుతింపుచు రామదాసుగారుతానిపుయిచ్చినవరహాలు జాగీరుకర్నాటా

లాకాశాల్వాలు భూషణంబులు మొదలగు సమస్తంబును దీసుకొని గృహంబునకుం బోవుటకుమ్ముందు శ్రీహృదయకమలనివాసుండగు రాముని నివాసంబునకుం జని సమర్పించి దర్శనం బొనర్చి రావలయునని వచ్చుచుండగా భద్రాచలంబున నివసించు భక్తసమూహంబులు తంబుర చిటితాళమృదంగాదులగు గానసాధనంబులం గొని పరమాంతరంగభక్తుండగు రామదాసుగారి నివసింపుటకై గంధపుష్పతాంబూలఫలద్రవ్యంబులం గొని యెదురేగి యా భక్తునకు ననురక్తి మీరసంభరమును దీర్ఘదండనమస్కారంబు లొనర్చిన వారిం గూడుకొని నామకీర్తనంబులు పాడుచు భద్రశైలంబునకు బోవుచున్నారు. పున్నాగవరాళి-ఆది. జానకీరమణా-కల్యాణగుణసజ్జనావననిపుణా॥ ఓనమాలు వ్రాయగా నేనీనామమే తోచు॥ జాన॥ ఎందు జూచిన నీడు-అందమె గానవచ్చె-నీ ముద్దుమోము జూచి-మానులెల్ల మోహించిరిగా॥ జాన॥ దుష్టులని న్న జూడ దృష్టి తాకును గాని॥ జాన॥ ఎన్ని జన్మాలెత్తిన నిన్నే భజించనివే॥ జా॥ ముక్తి నేనొల్ల నీదుభక్తిమాత్రమే చాలు॥ జా॥ రాతినాతిగ జేసెనీ పాదరజము గాదా॥ జా॥ నారదాదిమునులు పరమందిరిగను క॥ జా॥ సత్వసచిరూపమున ప్రత్యక్షమైన తండ్రీ॥ జా॥ భద్రాచలనివాస-పాలితరామదాస॥ జా॥ వ॥ ఈగతి హరిదాసులం గూడుకొని పరమానందంబున రామభజనంబు జేయుచు భద్రశైలశిఖరంబు జేరనంతకు పూర్వమే యర్చకులు రామదాసుగారికి గన్నంబొసంగుటకై గుడిబీగములు దియించి సమస్తపూజాద్రవ్యంబుల నాయత్తంబు చేసుకొని గావియుండుతరి నా రామదాసు గోపురద్వారప్రవేశంబు జేయుచు నానందబాష్పంబులు దొలుగ నీకాలంబునకు రాముడగినగోనగలిగెగదా యని కీర్తనము చేయుచున్నారు.

పంతువరాళి-ఆది. రామనామము బల్కవే-పాపపు జిహ్వా- రామనామము బల్కవే॥ రా॥ రామనామమును నీవు ప్రేమతో బల్కితే స్వామి యెల్లప్పటికి కామితార్థము లిచ్చు॥ రా॥ మతిలేనివారలెల్లను సీతాపతిని సతతము దలచితేను హితవుగ వారి పూర్వకృత్యములెల్ల మాన్పి అతులిత సామ్రాజ్య ఆనందమొదజేయు॥ రా॥ సారాసుందరాకారుని వేసారకే ప్రొద్దు కొంభజింపుచుండుము నీ-ఘోరికృత కల్మష దోషములన్నియు చేరనియ్యక గొట్టి పారదోలెటి రాఘు॥ రా॥ దాసులనెల్ల బ్రోచుచు భద్రగిరినివాసుడై జగములేలుచు-దోషములెల్ల బాపివాసిగ ధరలో రామదాసుల హృదయనివాసుడై సీతా॥ రా॥ వ॥ ఇవ్విధంబున మానసనియమసుపూర్వకంబుగా స్తుతి చేయుచు ప్రాకారప్రదక్షిణంబు సేయుచు ధ్వజస్తంభంబుకడ నిలువంబడి కీర్తనంబు సేయుచున్నారు. నాదనామక్రియ-ఆది. భజరే శ్రీరామం-హే మానస-భజరే రఘురామం॥ భ॥ భజ రఘురామం భండనభీమం రజనిచరౌఘవిరామం రామం॥ భ॥ వనరుహనయనం కమలాసహితశేషశయనం మనసిజకోటిసమానం మానం॥ భ॥ తారకనామం దశరథరామం చారుభద్రాద్రిసంచారం ధీరం॥ భ॥ సీతారామం చిన్మయధామం-శ్రీతులసీదళ శ్రీకరధామం॥ భ॥ శ్యామలగాత్రం సత్యచరిత్రం-రామదాసహృద్రాజీవమిత్రం॥ భ॥

వ॥ అనియిట్లు విధంబున కీర్తనంబు చేసి సాష్టాంగనమస్కారంబు జేయుచున్నారు.

శ్లో॥ హే రామభద్ర! శ్రేయ హే కృపాళో। హే భక్తలోకైకశరణ్యమూర్తే। పునంతు మాం త్వచ్చరణారవిందం జగత్పవిత్రం శరణం మమాస్తు॥ వ॥ ఇవ్విధంబున ధ్వజస్తంభంబు వద్ద వందనం బొనర్చి రామదాసుగారు దాసులం గూడి ప్రాకారప్రదక్షిణం బొనర్చుచు కీర్తనము జేయుచున్నారు. కన్నడ-ఏకతాళం. రామ రామ రామ సీతారామ రామ రామ సతా॥ యూదిదేవా నామీద నింతైన సదయరాద-పాదముల మ్రొక్కెద పలుమారు విన్నవించెద॥ రా॥ తప్పులెంచబోకె నీకు గొప్పతనము చెల్లదు- యెప్పుడు నిన్నే నమ్మితి తప్పక నన్ను రక్షించు॥ రా॥ పలుప్రత్యక్షము కావయ్య పనిసేతునో రామయ్యా-జాలము సేయక మయ్యా శరణం

టినిగనవయ్యా॥రా॥ఎంతబలమొనీదుమాయయెన్నటికితెలియరాయ అంతరంగముతెలియ రాక యూపదలతోలగదాయ॥రా॥ పతితపావనబిరుదుపాలించుకొమోక్షపోకయి నిరుల నేకులజగదీశ్వరాఏలపరాక॥రా॥ నమ్మనేర్తునిన్నేగాకనాచేతనేమానీకృపలేక-మి న్నునవేడెందాకమీసామైన్యనపరాక॥రా॥ ఇక్ష్వాకువంశమునబుట్టిఏమయ్యాననుచేప ట్టినిలుపుచునట్టిదిఏటిన్యాయముమోదశరథపట్టి॥రా॥ భద్రగిరిధామరామసారభక్తినిరదితే మాతులునైదైవములగొలిచేమాచూడుమీదయమరచేమా।రా॥ వ॥ ఇట్లుభజియించు ప్రాకార ప్రదక్షిణంబుగావించిగర్భగృహంబులోపలంబ్రవేశించి శ్రీసీతాలక్ష్మణసహితుండైనివసించి యున్నరామునంజూచి యానందపరవశుడైకన్నుల నానందబాష్పంబులు దొరుగనైమగచి మనంబునరామమూర్తియందులీనంబుచేసి చిత్రింపినచిత్రంబుకైవడికొంతడడవునిలువంగ బద్ధరుస్వరంబునరిట్లుకీర్తింపుచున్నారు॥ శంకరాభరణరాగము- చాపుతాళము.

కంటినేడూయారాముల - కనుగొంటినేడు। కంటినేడుభక్తగణములపాలిమా వంబుభద్రగిరినుండియున్నవాని।కంటి॥ చెలువొప్పుచున్నట్టిసీతాసమేతునికోలుపుదీరిన కోదండరామునిIకంటి। కస్తూరితిలకముఘననీలగాత్రముకరుణారసము కురియుకన్నుదో యిగలవాని ॥కంటి॥ పచ్చరుమంజినుత్యాలసరములమెరయగమురిపెంపుకరుసవ్వమోసు గల్గినవాని॥కంటి॥ ఘల్లుఘల్లని పైడిగజ్జలందెలమ్రోయ - తళుకుబెళుకుపాదతలము గల్గిన వాని॥కంటి॥ కరుగుకుబంగరుచేకాంతిజగముగ కల్పశరచాపములుకేలధరియించుస్వామి ని॥కంటి॥ ధరణిశ్రీరామదాసునిరక్షించుపరమపురుషుడైనభద్రగిరీశుని॥కంటినేడూ.యా రాములకనుగొంటినేడు। వ॥ఇట్లుభజంబునకీర్తనంబుజేసినిలువంబడియున్న రామ దాసుగారికిరాములవారిదర్శనంబిప్పించుచున్నఆర్చకులు రాములవారికిషోడశోప చారపూజలుగావించితులసీసహస్రార్చనంబుజేసి ధూపదీపంబులొసంగితీర్థప్రసాదంబులొసగ గోపంబులునారామదాసుకొసంగిన నతండుశ్రీరాములనుగూర్చి యిట్లునికీర్తనజేయుచు న్నారు॥ శ్లో॥ శ్రీరామచంద్రకరుణాకరదీనబంధో । సీతాసమేతభరతాగ్రజరాఘవేశ పాపార్తిభంజనభయాతురదీనబంధో పాపాంబుధౌ పతితముద్ధరమామనాథ॥ ౧॥ వందే రామమనాదిపూరుషజయంవందేనమారాయకం। వందేహారకిరీటకుండలధరంవందే శ్రీనీ లద్యుతిం।వందేచాపకలంబకోజ్జ్వలకరంవందేజగన్మంగళం। వందేపఙ్క్తిరథాత్మజంమమ గురుంవందేసదారాఘవం॥౨॥వందేకౌశికగాతమాభ్యభినుతంవందేఘనశ్యామలం।వందే తారకపీఠమధ్యనిలయంవందేజగన్నాయకం।వందేభక్తజనాఘుదేవవిటపంవందేధనుర్వల్లి భం।వందేతత్త్వమసీతివాక్యజనకంవందేసదారాఘవం॥౩॥వందేసూర్యశశాంకలోచనయు గంవందేజగత్పావనం।వందేపత్రసహస్రపద్మనిలయంవందేమురారిప్రియం।వందేరాక్షస వంశనాశనకరంవందేసుధాశీతలం।వందేదేవకపీంద్రకోటినుతంవందేసదారాఘవం।౪। వందేసాగరగర్వభంగవిశిఖంవందేజగజ్జీవనం। వందేకౌశికయాగరక్షణకరంవందేగురు ణాంగురుం।వందేబాణశరాసనోజ్జ్వలకరంవందేజటావల్కలం। వందేలక్ష్మణభూమిజా న్వితకరంవందేసదారాఘవం॥౫॥ వందేపాండురపుండరీకనయనంవందేంబుబింబాననం। వందేకంబుగళంకరాబ్జయుగళంవందేలలాటోజ్జ్వలం। వందేపీతదుకూలమంబుధనిభంవం దేజగన్మోహనం । వందేకారణమానుషోజ్జ్వలతనుంవందేసదారాఘవం॥౬॥వందేనీలస రోజకోమలరుచింవందేజగద్వందితం। వందేసూర్యకులాబ్ధికౌస్తుభమణింవందేసురారాధి తం।వందేసాధకపంచకగ్రహణంవందేజగత్కారణం।వందేపంచశతపంచకతత్త్వదహితం వందేసదారాఘవం॥౭॥వందేసాధకవర్గకల్పకతరుంవందేత్రిమూర్త్యాత్మకం।వందేనాథల

గ్రాంతే సంస్థితం వందే త్రిపదాశ్వరం। వందే రఘుపతిం హీనచిత్తఫలభం వందే సభానాయకం। వందే పద్మాక్ష దయామృతార్ణవ మహం వందే సదా రాఘవం॥౭॥ వందే సాత్త్వికతత్త్వసంస్థితమహం వందే సదా నాయకం వందే చారుచతుర్భుజం మణినిభం వందే మఝబ్బజ్రఝషం। వందే బ్రహ్మపిపీలికాదినిలయం వందే విరాడ్విగ్రహం। వందే పన్నగతల్పశాయినమహం వందే సదా రాఘవం॥౮॥ ఇట్లు శ్రీరాములవారి దర్శనంబాయె పరమసంతోషమంది నస్య నకుబోష్కై మరలి వచ్చుచు హరిదాసులం గూడుకొని భగవద్గుణానుకీర్తనంబు గానము సేయుచున్నారు. సా॥ కాంభోజి-చాపు. రామచంద్రా నన్నేలేవో రక్షించేవో - నీ పాదుగ-సీతా రామునా భాగ్యమా నిన్నే నమ్మితి॥ భూతునివలెను నేను పాముకై ప్రాణ సంకటమునను లెక్కింపక॥ ఓర్పుతో గుహుని వలె వేడను పనే - నేర్పుతో నాగానివలెను స్నేహముగా నేర॥ అంగదునివలె నేను అంతపని నేటి నేర-సంగరమ్మున సుగ్రీవునివలె పాధింప నేర-గాలిపట్టివలెనేను చాలిముగ మోసు నేర- బలిమితో హనుమంతునివలె పాటుపడ నేర॥ ఉడుత్యాత బరిపలె లాలించి యడిదనేర-మేలిమిగ సీతవలె మెప్పించ నేర- గుహరాజువలెనే సుగట్టిగ మోయ నేర-విజయునిసతివలెవినుతింప నేర॥ గురిగా జాంబవంతుని వలెకోరి భజియింప నేర-చేరి విభీషణుని వలెశరణన నేర॥ పగగ జటాయువలె ప్రాణము లేని నేర-తిన్నగ నహల్యవలె గ్రీతింప నేర॥ నేను రామదాసునివలె పూనిమిము భజియింప నేర-దీనునిరక్షించుము భద్రాచలరామధీరా॥ సా॥ వేరి-చాపు.

రామసుధాంబుధి ధామ రామ నాదైనయెడ దయరాదురా॥ వేమరు వినయములోపి నవించితె నాపై కనికరమేమిరా॥ రా॥ మక్కువనే నెంత బతిమాలుకొన్న నీమనసు కరగదేమిరా నిక్కముగా తలంచి నీవే నమ్మి యున్నానురా॥ రా॥ దిక్కు నీవనియున్న దయజూడవి కపాటుదికై యెవ్వరున్నారురా యెక్కడను న్నావో నా మొరాలకించవింత పరాకేలరా॥ రా॥ ప్రతిదినము పరపోషణ సేయుటే దొడ్డవ్రతమనితిరిగితి రామతి లేనిధనికు లెగతిరాని దినము సేస్తుతించెదసామి రా॥ రా॥ సతతము మాయసంసారము నమ్మి దుర్గతినొందవలె తైతిరా పతిత పావన చాలపైతనా యిదివ ప్పితిగతిజూపి రక్షించరా॥ రా॥ నీపాదసేవ జేసెసజ్జనులకు యే పాపములుండవురా - తాపత్రయవ్యథలు మాన్పి నను దరిజేర్చి గావవేరా॥ రా॥ ఈపట్లు రక్షించి నా పొంతనున్న నీ దివ్య పాద నాగుడా- ఆపద్బాంధవ భద్రాద్రి రామదాసుడను చునన్నేలు కోరా॥ రా॥ మరియు నాగిరిరాజ బుడిగ్గి సాధువిధులందు భక్తులం గూడుకొని భద్రగిరి శైలంబున ప్రదక్షిణంబు సేయుచు రామదాసుగారు ఆనందనృత్యంబు సలుపుచున్నారు।

సా॥ పీరు-ఆది. శ్రీరాముల దివ్యనామస్మరణ చేయుచున్నా జాలు। ఘోరమైన తపములనుకోరనేటికే మనసా॥ తారక శ్రీరామనామ ధ్యానము జేసినజాలు వేరువేరు దైవములను వెదుకనేటికే మనసా॥ శ్రీ॥౧॥ భాగవతుల పాదజలము పైనజల్లుకొన్నజాలు బాగుమీరనట్టి పుణ్యపాపనేటికే మనసా॥ శ్రీ॥ పరులహింస సేయకున్న పరమధర్మమంతే చాలు-పరులసురక్షించునని పల్కనేటికే॥ మనసా॥ శ్రీ॥ దారకొనిపరుల ధనమూదోచకయుండితే చాలు - గుడులు గాను గోపురములు కట్టనేటికే॥ శ్రీ॥ ౩॥ పరగి దీనజనులయందు పక్షముంచిన దేహాలు పదమున్నిండను ప్రీతిపెట్టనేటికే। మనసా। శ్రీ॥ హరిదాసులకు పూజలాచరించిన జాలు హరి ప్రసాదసేవ నేయహానియేటికే మనసా॥ శ్రీ। ౪॥ జపతపానుస్థానములు చేసినను యాధుతైలధారలుగదీసనిపద్మనామమంత్రకోసమై॥ మనసా। శ్రీ॥ చపలములేక రామ సకలజింతించెవను సత్యమాజపతపానుస్థానములను సేయనేటికే॥ మనసా॥ శ్రీ॥ ౫॥ అతిథి వచ్చియాకలన్న యన్నమిడి పెంపుడాలు క్రతువు సేయనానేతా తుపలయ నేటికే। మనసా॥ శ్రీ॥ సతతము మాం బ్ర

దిసాన్వామిగ్రైయేలాగు డిగేచాల యితరమతములని యేటి వెసలదేటికి మనసా॥ ౹౹

వ॥ లోకైకనాథుడగు శ్రీమన్నారాయణునినోళ్ళ జన్మసాఫల్యంబుగా నిట్లు కీర్తించు చున్నారు॥ జం ఝూటిరాగము.- చాపుతాళము.

నరహరి నమ్మకనరుడ నమ్మి తెలగజన్మమేలేయనా- చెరుకున్నుండగ వెల్లి వెదకుగ సమయి తెలిసి నాల్కరుచు బుట్టునా. మనసా-నర॥ కాళ్ళుండగ మోకాళ్లతో డిచి తకాశిచేప నన్నునాసిళ్లునుండగ వుమ్మినీళ్ళను మ్రింగితేసిండూదాహమునుదీరునా- మనసా- నర॥ కొమ్మ నుండగ కొమ్మబొమ్మతో గలసితేకోరికేకోనసాగునా- అమ్మవుండగ పెద్దమ్మనగోరితేను స్తనము చేకూడునా- మనసా- నరహరి॥ అన్నముండగ నాబిచ్చ్యము దినన తనాకలి చెలదీరునా కన్నెలుండగ చిత్రకన్నెలగలసితే కామముకు వ్యథ తీరునా- మనసా॥ నరుడు గ్రబాధచేను ఓర్వపడుకోళ నిద్రకంటికిపచ్చునా - భద్రగిరీశుని భక్తి సేలినరుడు పరమునుగనసేర్చునా॥

వ॥ ఈతీరున కీర్తనంబు సేయుచు రామదాసుగారు సన్నిగృహంబునకు ముందునిలచబడి యిట్లని కీర్తించుచున్నారు। మోహనరాగము- ఏకతాళము.

మానసమానీవుమరువకుమీ ప్నె। ధానము రామనామమను సధానము॥ మాన॥ సారముగు రుభక్తి మీరకుమీ - సంసార ఘోరాటవిలో దూరకుమీ దరిచేరనికోర్కులకోరకుమీ యిదారింటి వెనువెంటు పారకుమీ భ్రష్టమానసమా॥ పరదైవములకు మ్రొక్కుమీలోలనరసిజముఖులకుదక్కుమీ । ఘోరనరకకుఃఖములెల్లను బాయునుమీ దాశరధికథామృతసారములో రుచిమానసమా॥ విప్రూపము వెలుగొందునుమీ॥ అజ॥ రుద్రాదులకెల్ల విందునుమీ- దారిద్ర్యవ్యాధికమందునుమీ శ్రీభద్రాచలరామదాసపోషభక్తి॥ మాన సమా॥

వ॥ ఇవ్విధంబున భగవద్దర్శనంబుచేసి నెమ్మనంబెందిరేయింబవలు రామదాసుగారు హరినామస్మరణంబు గావించుచు విష్ణులంభోజంబు లన్వృష్టలంజేయుచు పరమానందంబుననుండ నచ్చటు భద్రగిరియందు సీతాదేవి రాములం జూచి ఇట్లనియంతరంగభక్తుడగు రామదాసునకు దర్శనభాసంగక మ్లేచ్ఛుడగు తానిషకు దర్శనంబొసంగితిరి కపట కృత్యంబనాది గామీయందు నిత్యబంధ్యోనిటుల జేయుటకు గతంబెఱింగింపుమనిన శ్రీరాముడు మొగంబున చిరునగవొలికించి సీతాదేవికిట్లనుచున్నారు॥

—※ తానిషపూర్వజన్మవృత్తాంతము. ※—

క॥ గంగానదియుత్తరమున। శృంగారంబై చెలంగుశివపుర భక్తిని। గంగాంబలకుసగిపమును। మంగళస్నానంబుగ డిగిమనుజుడ సేయన్॥ క॥ దేవేంద్రపదవిజెందును। దీవ్ర జగననుచుబలుకుదృఢవాక్యంబుల్। కోవిదుడొకవిప్రుడువిని। యావిధినొనరించుచుండెనహాయన మెలమిన్। క॥ వాక దినముకోరతగలనా। డికపరమేశ్వరుడుగలుగడీచూడననుచున్। వికలముగ దలచివిప్రుండొకజలఘటుమీశుశిరముపైబడవైచెన్॥ ఉ॥ నిండివెలుంగుమూర్తి గమనీయభుజంగమరాజమండలీ। మండనునర్ధచంద్రపరిమండితమస్తకుదారు వల్లికా। పాండురవర్ణజండతరఖండనుహేమగిరీంద్రచారుకో। దండమువేళుగంధగజదానవఖండనుగాంచెముందటన్॥ వ॥ ఇట్లు ప్రత్యక్షంబైనయుమేశుబలునదంబులగొనియాడదొడంగెను॥ జయజయశంకర నాథ వశంకరజయజయరిపుబటజనుహనాశంకర- శరణునిరంజనసజ్జనరంజన శరణుప్రభంజనజగదవభంజన - పాహిపురాంతకహంతభుజవిక్రమ - పాహియుపద్యాశంకరగ౯ననీ - యచ్చుగనిను దెలియవు చాలిచదువులు మెచ్చినిస్తువుమేలగు పదములునీకెవ్వరిపైన వ్వదుకోపనుల కులకెంతదెలపుదుప్రతాపము - పరుడుస్వజనుడనుభావభేదము- బోలయదునీమదిపూర్ణామోదము - బలవునిన్నమిదయాకరు- సభీనుతయింప

బ్రహ్మాదులకుఁ గోచరుఁ ఖలుఁడమదాంధుఁడగలుషోత్కృష్టుఁ జలవిత్తుఁడగుదు జెడుఁడనిత్యస్థు
నేమియుఁ బొగడఁగనే తటివాడను-స్వామీ బదమరశరణన్నాఁడను- నీయసుఁడనికనేరము ం
చకనీసురక్షిత్రిచు ంబునుంచకు ఎరుగక జేసితినీయపచారముశరణన్నను గడపఁదెవ
చారముచలసేతిని సేవకులమహత్వము తెలిసితినీఎడదేవర సత్వము - నీకనుదొరగినసెగడు
నుజగము ఖ- నీకనుసూనవనిలుపుదజగములుయిట్టిసికుసరియేవనిహెచ్చితి- బొట్ట్రక్రొవు
సఃపోగడగవచ్చితినాగుణమెంచకుననుబాలింపుమునీగుణమెంచెదనీవాలకింపు
ము॥ అనిఁయిట్లనేకప్రకారంబులఁబ్రార్థించి ౨॥ కం॥ తానుమనమెచ్చినవై। భూమం
డలిబుట్టుమివుపృథివీపతివై సామజవరదునిధ్యానం। మామెంబునీకబ్బు హాదుమన్న
నగలుగునన్॥ వ॥ అనియానతిచ్చియంతర్హితుండయ్యె॥ క॥ అతడున్మ్లేచ్ఛకులంబున। భూ
తలమునఁ జాతమొందిపృథివీశుండై। ఖ్యాతిగ రాజ్యంబేలెను। ప్రీతిగ తానీషయునె
పేరిలవగుడక్॥ వ॥ ఓసీతాయతనికిదర్శనంబుగలుగునటులపశుపతివరంబగు
టజేసినగ్నంబొసంగితిని రామదాసుపూర్వజన్మవృత్తాంతంబువినుమనియిట్ల
నియె॥

—— శ్రీరామదాసుపూర్వజన్మవృత్తాంతము- ——

ఉ॥ పూర్వభవంబునందుబహుపుణ్యముచేతడొనర్చెమానురా। శిక్షచరాను
మోదితవిశేషవికాసితచిత్తపద్ముడై। శాల్వాగచంద్రుమహోర్మినిలజాలప్రసిద్ధికెనె
క్కి పేర్మితోశర్వులుపూజసేయుచునుశాపితదుష్కృతుడై చెలంగుచున్॥
శా॥ క్రీడాసక్తతనొకచిలుకను దాగంచిదర్జ్ఞుడై నెచ్చెమెల్। జాడంబొల్పుగుగూ
టమంచిఫలములోల్యన్నముంబెటియా। సిడాగాకుతేంద్రమునుం బెంచిచిబలేనీతిజ్ఞు
డై రాముమయం। బాడన్నెరుకిబల్క వర్ల్యల కెడక్ జాలంబ్రియంబంమిచున్। గీ॥ ఉ
న్నకతమునఁ జన్మమందు రామభక్తియొదవెనఁ జిల్కనిర్బంధపెట్టినందునను। బం
ధకానలోనుండవలసె। నిప్పుడాకర్మశేషంబునిగపగువ॥ క॥ ఆకర్మశేషమిప్పుడు।
యీకాంచకిదీర్చగాననితండికనా। కేకాంక భక్తుడైమదికోకస్తని నాచుపదము
గురుతగజేరుఁడక్॥ వ॥ కావుననితండెంతప్రయాసకులోనయ్యెఅవశ్యముభోక్త
వ్యకృతంకర్మశుభాశుభం అనియున్నదిగావున కర్మములుశేషించియుండెనెర
సాకుపరమభక్తుండై పునర్జన్మాంకురకారియగుటంజేసియితనికిజన్మంబులేకుండ
జేయుతలంపున పూర్వజన్మకృతదోషంబులువను భరింపజేసితిననియెనంత భ
ద్రాద్రియందు రామదాసుగారుప్రతిదినంబును రామభజనంబు సేయుచుభక్తుల
తోడంగూడ రామనామప్రభావంబును వర్ణించుచెట్టులనిన॥ ధన్యాసి-చాపు.

అబ్బబ్బా రామనామము అత్యద్భుతము గొబ్బున నేభాగ్యశాలికబ్బెనోరా
మ చిబ్బి॥ అబ్బబ్బా రామనామము॥ సాటి ములేనిసంసారసాగరమిదే-రామనా
మసంపాతవోలునున్నాటరువదిభవరోగములన్నీ-చెరిపంచేంద్రియములన్నిచే
రకులో జేయునామం- మారసమైయమదూతలనుకొట్టెటినామం॥ అబ్బబ్బా రా

మ. స్వామి॥ దినదినము జిహ్వకింపైనయగనుండెడినామం॥ ధనకనకవస్తువులు దయ
చేయునామం అనుకొనలు నేకర సమాభివృద్ధిజేయునామం - తనువును రెండ
నుచుచుదని తారకనామం॥ అబ్బ॥ ముక్కంటిసతికి శాశ్వతకీర్తినిచ్చే రామనామం
యెక్కువైన వాల్మీకిఋషి యెప్పుడనుష్ఠానం ఒక్కసారి రామాయంటే వాంఛా
స్వాహా పాపములన్ని క్రమికెక రెండుమారులంటే మోక్షమిచ్చే నామం॥ అబ్బ
బ్బా॥ దగ్గిర రాదు మన్మథుడు దవ్వులనుండు - దుష్కర్మములు గొబ్బున మోహపాశ
ముల తెగగోయు నామం - మబ్బు దూది కొండలవంటి ముయిలుపుట్టిన పాపముల
న్ని - అగ్నియును గురువలె కాల్చునా రామనామం॥ అబ్బ॥ కామక్రోధలోభమో
హగర్వములచే రామనామం స్వామిభద్రాద్రీశు సితోటి సద్గుణనామం సీవముతో
బలికితేను సత్యమోక్షపదవీనామం రామదాసునేలిన శ్రీరామనామం॥ వ॥ ఈతీ
రున భాగవతకులాలంకారుండు భజనంబు సేయుచుండ కొందరు మూర్ఖజనులు
గోవును జంపి చెప్పులదానమని చెప్పినట్లు యితండు రాజద్రోహంబు చేసి యీరా
తికి నలంకారము సేయనేమి ఫలంబు గాంచెనని వీధులందనుకొనుచుండ కొంద
రు హరిభక్తులు విని రామదాసుగారితో దెల్పన తండీట్లనుచున్నారు - బిలహరి - ఆ.

ఎవరు దూషించిన నేమి మెచ్చి - యెవరు భూషించిన నేమి అవగుణంబులు మా
న్పియాక్రీరతీ క్రైన నవనీతచోరుడు నారాయణుడుండ॥ ఎవ॥ పిమ్మటలాడిన నేమి -
మంచి ప్రియములు పలికిన నేమి - కొంచగోరంమనికోరకెలాస గాడి సమ్మతినా
పాలిసర్వేశుడుండ॥ ఎవరు॥ వానిపంతము మాకేల - వట్టి - వాదులతో జపోలా -
దూషించేవారితో పలుమారు పొందేల కాచిరక్షించే రఘువరుడు రాముడుండ॥ ఎ॥
అపరాధములు యెంచేవారూ మాకు - ఉపకారులైయున్నారు - విపరీతచరితులు
వినుమ పెల్లప్పుడు - కపటనాటకధారి కపెట్టియుండగ॥ ఎవరు॥ వాసివన్నెలు సల్ప
నేల మాకు - వాసనలను భ్రమయనేల వాసిగ భద్రాద్రివాసుడై నిరతము - బాసు
రిముగ రామదాసుడైయుండగ॥ ఎవరు॥ వ॥ ఇవ్విధంబున వారిలనాక్షేపించి
యిట్టి జనులకు భగవద్భక్తిగలుగునటులనైన దెల్పెదంగాక యనిమృదంగాదినాద
సంబులుగొని సన్నాహంబునం బురవీధులందు హరినామకీర్తనంబు జేయుచు ఓజను
లారా నిఖిలభవరోగహరంబగు నారామజోగిమందు గొనుండని కీర్తనంబుజే
యుచున్నారు॥ భాస్కరవిలసితవృత్తము.

రాముడునరుడనిచూచిదురాచారాదిడటనలజనులుమన్నైగా। రాముడు
గురుడనిచూచిన దాచారాదినటనలబుధులునవాని। ఘనపమనిపరమపదంబువి
చారింపుడుకనబడు తెలివినిదగహృద్ధామునిహరిని వినాయనిజహృత చేయుజ
గతికలుగదనిచదివాడక॥ నాదనామక్రియ రాగము - అదితాళము.

రామజోగిమందుకొనరే - పామరులారా - రామజోగి మందుకొనరే॥ రామ

జోగి యింటిమీఁద ప్రేమతో భుజియించినప్పుడే- కామక్రోధములనెల్లకడను పొరదోషమందు॥ రామ॥ మదమాత్సర్యలోభములను మాటలోనిలిపేటి.. గుణగణ్యములనుగాడంగా యెడదోలేమందు॥ రామ॥ కాటుకకొండల వంటికీర్తులు లెడబాసేయందుసాటిలేదుజగము నందుస్వామిరామజోగిబావమందు॥ రాము॥ కోటిధనములిచ్చే మనికొనబోయినదొరకనిమందు- సాటిలేనిబాగవతులుస్మరణచేసీతలచేమందు॥ రామ॥ ముదముతో భద్రాద్రియందు ముక్తి నొందించేటిమందు సదయుఁడై శ్రీరామదాసుసద్భక్తితో గొలిచేమందు॥ రా॥

వ॥ ఇవ్విధంబునసమస్తజనులకాహ్లాదంబుసంధిల్లపరమ శాంతస్వరూపుఁడై రామదాసుగారువర్తింపుచుండ నారాములబ్రంహోత్సవాంకురార్పణదినంబగుచైత్రశుద్ధప్రతిపదాదిగాబ్రంహోత్సవంబు సాంగముగపొంచరాత్రోక్తప్రకారంబునజరిపించి సీతాకల్యాణంబునుగావించి బ్రాహ్మణులభోజనంబులం దృప్తిజెందించియవరోహణదినంబునకలశోద్వాహనంబునుం జేయించి నకంమటనప్రకారంలా రామదాసునకు శ్రీశతగోపంబును తీర్థతిరుమణీ లొసంగి గీతవాద్యంబులతో గృహంబునకనుపునపుడు రామదాసుగారేవనిగీతిపాడుచున్నారు॥

నాదనామక్రియారాగము-ఆదితాళము.

ఆనందమానందమాయెను- శ్రీజానకిరామస్మరణసేయను-నేడార్యులకృపమాకంగల్గెనుఇప్పు డినువైయేడింటనున్నపరమాత్మజూడగానే॥ ఆ॥ పరమభక్తిశ్రద్ధగల్గెనుబహు పాతకజాలముడుల్లదొలగెను- బటురాగద్వేషములెల్లవీడెను అష్ట రాజయోగమందున్న రామునుజూడగానే॥ ఆ॥ పూర్వపుణ్యములానగూడెను-పార్వతీజపమంత్రమీడేరెను- ఆపూర్వవృత్తినిగనబడెను- పరమపావనమైన శ్రీహరిసేవగల్గినేడు॥ ఆనంద॥ సామాన్యులచెంతజేరము- వట్టి- పామరజనులనింకగూడము-విషనా-కామపరబద్ధులజేరివెడము-మాకంహరినామస్మరణచేసెపరమభాగవతులేదికరా॥ ఆ॥ రామభక్తులజేరగల్గెను-యితరకామములెల్లవిడగల్గెను- పరభామలపైనభ్రాంతిదొల్గెను- మేము-పరులదోషములెన్నమొరులన్నెపరాడము॥ ఆ॥ ఇతరచింతనలికసేయము- రాముల ఇతరదైవాలగొనియాడము-నరా-పతులకుంజికిరి-చింతసేయము- ఇనకులదైచంద్రుడైనభద్రాచలరామునిసేవమానము। ఆనంద॥ భద్రాద్రిస్వామిమాకండము-వేరేతుద్రాడేపతలందలపము-దారిద్ర్యములెల్లమదినెంచము. భద్రగిరిరాముదాసునేలిన-పరమదయాళుఁడుగల్గె॥ ఆనం॥

వ॥ ఈప్రకారంబునరామదాసుగారుప్రతిసంవత్సరంబును శ్రీరామునికిరీబ్రంహోత్సవంబు జేయుచుభగవత్కైంకర్యంబునందు బ్రాహ్మణపూజనంబునందుఆసక్తచిత్తుండై యుండగొన్నిదినంబుల కారామదాసు గారికి

కాళ్ళునొప్పికనుపించిన భద్రశైలంబునకు బోయి స్వాములవారిదర్శనంబు జేయుదుంగదా యనుకొని చాలక రామదాసుగారు విచారగ్రస్తులై యిట్లని చింతింపుచున్నారు. కాంభోజి-ఆది.

ఎక్కడికర్మములడ్డపడెనో యేమిసేతురామా - అక్కడ నాకన్నులు నిన్నుగను మని తలఁచితే రామా॥ఎ॥ ప్రకటముగా యేపాపమెటుల దాపురించెనో రామా - సకలలోక రాజ్యపదవి సన్నుతింపరామా॥ఎ॥ పృథివిలో పూర్వజన్మ పుణ్యఫలితమేకా - ప్రతిదినము గడచు నిపలయు నీపదయుగవాంఛ వదనకా॥ఎ॥ నూఁడు నెలలాయె రాముని ముంగర నిల్వకా - యెన్నడిట్లుండి నేను యెరుగరాఘవా॥ఎ॥ కోరి భద్రాచలరాముని కొలుతు నంటిని - రామదాసుని కోర్కెలొసగి రక్షించు మంటిని॥ఎ॥ వ॥ ఇవ్విధంబున చింతించి రామనామస్మరణ జేయుచున్న నా పేక్షితార్థము నిచ్చునని యటుల జేయని వ నిజనామంబు నిరర్థకంబని చెప్పుచున్నారు. కల్యాణి-ఆది.

రామరామయని నోటరవ్వంత సేపైనను నీమనసుతప్పకి మంచినీతితో బల్కనివాడు దుష్టుడు-మూఢచిత్తుడు॥రా॥ దేహము శాశ్వతమని తెలియక దుర్బుద్ధి చేత-సాహసమున సాధుజనుల సంకటపెట్టెడి వాడు-పాతకి బ్రహ్మఘాతకి॥రా॥ కొండలు పెంచుచు నేనుపండి వాడను చుచాల-చెండితనము గలిగి పరులదండనగోరెటి వాడు-నిక్కునాథుని లో దక్కునా॥రా॥ మన్ననతో పిన్న పెద్దలకన్నుల గానక నుభాగ్యమున్నదని గర్వమున అన్నము బెట్టని వాడు-హీనుడు దుస్సంధానుడు॥రా॥ ధనము యెంతగలిగియున్న దానధర్మము లేని వాడు హీనుడయ్యభూమిలో యెన్నాళ్ళు బ్రతికిన యేటికిముప్పాటికి॥రా॥ పగిపాటి తెలియక నుపరుల ద్రవ్యము పహరించి కరుణలేక నొసెదసాదల కష్టము బెట్టెడివాడు- తట్టునాను పమట్టునా॥రా॥ దూరభారము దెలియలేక దుర్బుద్ధితనపోసి మరదప్పి పరులసతుల మెల్లనపొందఁజేటివానికి మోసము చాలదోషము॥రా॥ స్నేహము జేసిన వానికి ద్రోహము చేసిన వానికరూపునను సి మాతకుకులిమమునను మెంపక స్తులగో మురూకొరతపేసు కూ॥ రా॥ రామదాసు ప్రేమతో మిభద్రశైల- ధామసీతారామచంద్రులకామించకొలువక పోలిన మోసము బ్బునా॥ రా॥ వ॥ ఇవ్విధంబున రామనామమాహాత్మ్యంబు చెప్పుచుండుటకైన కాళ్ళనొప్పి నడిబాధవిశేషమగుచుండ రామదాసుమాత్రము గర్భము జొప్పించిన దిమొదలు బంధనదలముకొని యిట్లనుచున్నారు. వరాళి-రూపకం. అయ్యయ్యో నే జెల్ల! యీగ సుఖమెవ్వడ లేదుగదా-రామయ్య-జన్మాలు గెలిచే నన్నిగలవు గదా-రామయ్యా-నిత్యము రఘుకులసార్వభౌమయె చెందాన బ్రోచెదవో-గ మయ్యా। వనజనాభుని మాయ తెలియక సేవ్రపగల బొందుచుంటిగా-కొన్నాళ్ళు-మును చేసిన పూర్వపాపసంఘముల చేముని గితెలుచునుంటిగా-కొన్నాళ్ళు యెనుబదినాల్గు లక్షలయోనులందెల్ల వేసరక బుట్టితిగా-కొన్నాళ్ళు అనయము నరకములను భవించ స్వర్గమంటుజొచ్చితిగా-ఓరామ॥ అయ్య॥ బాంధవము లేక నాకా కెమంద సలసట హొందితిగా-కొన్నాళ్ళు- మేలుదెలియలేక మంచిలోపల జిక్కినుకుచునుంటికద కొన్నాళ్ళు జాలినా. దసూ వ్రతారణములో చొచ్చి నవమునొందితిగా ఓరామా॥ అయ్య॥ వర్షములో జిక్కనసుమతిమిద సెప త్రింపుచుంటిగదా-కొన్నాళ్ళు-పరుసాసన్య శేషగతమై-ధాన్యముల వరలివర్తిచితిగా-కొన్నాళ్ళు పురుషుడారగించున న్నములో వానిపొట్టజేరయుంటిగా-కొన్నాళ్ళు- పరనరుని రేతస్సువల్ల నారిగర్భవాసకాన బడియుంటిగా-ఓరామా॥ అయ్య॥ త్రిప్పుచుల త్రిలోకలవిన దినము ద్రిమ్మరుచుగదా-కొన్నాళ్ళు అప్పుడు మాతల్లి యుప్పు త్తలు సుదినసంగలుర్చుచుంటిగా కొన్నాళ్ళు. యెప్పుడు జనించుడు బయలువెళ్లుదునని ఎదురుచూచుచుంటిగ -కొన్నాళ్లు-చెప్పరానటువంటి ద్వారము లోనుండి జననమునొందితిగదా ఓరామా॥ అవ్వ పా లుచూరుర్గ ధపాత్రలో దగలుపాలుచు

నుంటినిగదా-కొన్నాళ్లుపెరుగుచు బాల్యావస్థలఁగొన్ని దినములు పరిగులాడుచునుంటిగా-కొన్నాళ్లు-తరుణులతోఁగూడిమదమత్సరములనుతన్నారుగనైతిగదా-కొన్నాళ్లు- తరువాత దారాపుత్రాది మోహముదగిలివర్తించితిగా ఓ రామా॥అయ్యో॥ తలవెల్లనైదంతములూడివయుకచూడబడుచుంటిగదా-కొన్నాళ్లు- తలుపెదగ్గర జేరిబలిభిక్షములవారినితగిలిదిటుచునుంటిగా-కొన్నాళ్లు-పిలిచినరాని పెండ్లాముబిడ్డలచేతలిడుములబడుచుంటిగా- కొన్నాళ్లు-బలిమిఁదిరికండ్లుపొరలుగప్పి పరులబతిమాలుచుంటిగదా ఓ రామా॥ అయ్యో॥అంతటమృతిబొందితిమలయుచుయముని చేనాబాధలొందితిగా-కొన్నాళ్లు- ఇంతగానీరీతిఁ బుట్టుచు వేదనబడుచుంటిగా- కొన్నాళ్లు-కంతుజనకభద్రాచలపతివగునిన్నుగనలేకతిరిగితిగా- కొన్నాళ్లు-వింతగనేరామదాసుడనైతిని ఇకనెట్లుబ్రోచెదవో ఓ రామా॥ అయ్యయ్యో॥

శా॥ బాలత్వంబునఁగొన్ని నాళ్లుపిదపన్ భామాకుచాలింగనా।లోలాత్ముఁడనైతిఁగొన్ని నాళ్లుచిరియిల్లుఁజొనుంగిటన్ గొన్నినా।ళ్ళీలీలన్ విహరించితిన్ సుఖఫలంబించేమియున్ లేదుగా। జాలిన్నీపదభక్తిఁజేసెదను రామాయార్తత్రాణశీ॥ వ॥ ఇవ్విధంబున రామదాసుగారు జీవులకుకలిగెడిగర్భవేదనాదిక్లేశంబులువిచారించితనకిక జన్మములేకుండునట్లుదయచేసిగాపాడుమని శ్రీరామునిదలంచికీర్తింపుచున్నారు. వరాళి-చాపు.

ఎన్నెన్నిజన్మములెత్తగవలయునోఏలాగుతాలుదునో-ఓ రామా॥ఎ॥ నన్నింతకన్నజచేసేదినీకున్యాయముకాదుసుమీ-ఓ రామా॥ఎ॥ మొదటనిబంధనమునసగమాయువునిదురపాలైపోయెగా-ఓ రామా॥ఎ॥ పదపడితక్కినసగములోపదియేండ్లు బాలత్వమునఁబోయెగా-ఓ॥ఎ॥ వదలకయౌవనమునపరభామలవలలదగులనాయెగా-ఓ॥ఎ॥ ముదిసిసంసారాంధకూపములోజిక్కి-మునిగితేలగనాయెగా-ఓ॥ఎ॥ తనువస్థిరంబనితారకనామముతలపోయలేనైతిగా-ఓ॥ఎ॥ ప్రతిదినదినముసుపొట్టకొరకుదీనులవేడిదీనత్వమొందితిగా-ఓ॥ఎ॥ అనుదినమునగురుపదేశయోగమునభ్యసించనైతిగా-ఓ॥ఎ॥ఎనసినిమిషమైననీపాదములపైనిమనసునిల్పనైతిగా-ఓ॥ఎ॥ వాసిగనిహములోబడినపాటులెల్ల పాసినాశముగా-ఓ॥ఎ॥ మీసేవచేసియుమిమ్మునమ్మితేభవపాశములంటవుగా- ఓ॥ఎ॥లేశమైనకృపచేసిభద్రశైలవాసకావగరావుగా-ఓ॥ఎ॥ ఆసతోనెరామదాసుడననిమీకుదాసిలియొగ్గితిగా-ఓ॥ఎ॥

తో॥ ఇకనీసంసారంబుధిలోబడిఇకనిడుమలబడజాలా- అకలంకముగనీపదమున చేర్చననాదరించవేలా॥ఇది॥ ౧౧౪॥ వ॥ అనియివ్విధంబునఁగొంతవడిచింతించి శ్రీరామచంద్రపదార్చనంబొనర్చెడినాకికభీతినొందనేలసకలంబునకు రాముడేగలడని నిశ్చయించురామదాసులు బహువిధంగుల నుతిసేయుచున్నారు.

చతుర్వింశతినామపతిపాదకమైనచూర్ణిక.

శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండకాండతండోపతండకరండమండలశాంతోద్దీపితసగుణనిర్గుణాతీతసచ్చిదానందపరాత్పరతారకబ్రహ్మాహ్వయదశదిశప్రకాశంసకలచరాచరాధీశంకమలసంభవశచీధవప్రముఖనఖిల బృందారకబృంగవందమానసందీప్తదివ్యచరణారవిందం॥ శ్రీముకుందం॥దుష్టనిగ్రహశిష్టపరిపాలనోత్కటకపట నాటకసూత్రచరిత్రం బహువిధావతారం-శ్రీరఘువీరం కౌసల్యాదశరథమనోరథామందానందకందళితనిరూఢక్రీడావిలోలశైశవం- శ్రీకేశవంవిశ్వామిత్రయజ్ఞవిఘ్నకారణోత్కటతాటకాసుబాహుబాహుబలవిదళనబాణప్రవీణకోపపరాయణం శ్రీమన్నారాయణంనిజపాదజలజరజఃకణస్పర్శనీయశిలారూపపాపవిముక్తగౌతమసతివినుతమహీధవం- శ్రీమాధవంఖండేందుధరప్రచండకోదండఖండనోద్దండదోర్దండకౌశికలోచనోత్సవజనక చక్రేశ్వరసమర్పితసీ

తావిరాహిత్యసదానందం శ్రీగోవిందం॥ పరశురామభుజాఖర్వగర్వనిర్వాపణహితానుగతల
క్ష్మణవిజయవర్ధిష్ణుం శ్రీవిష్ణుం॥ పితృవాక్యపరిపాలనోత్కటజటావల్కలోపేతసీతాలక్ష్మణ
సహితమహితరాజ్యాభిమతదృఢవ్రతకలితప్రయాణరంగద్గంగావతరణసాధనం శ్రీమధు
సూదనం॥ భరద్వాజోపచారసనివారితశ్రమక్రమనిరాఘాటచిత్రకూటప్రవేశక్రమం శ్రీత్రివి
క్రమం॥ జనకవియోగశోకాకులితశత్రుఘ్నలాలనానుకూలభరతపాదుకాప్రదానసుధా
నిర్మితాంతఃకరణఖరదుష్టచేష్టాయమానక్రూరకాకాసురగర్వాపశమనం శ్రీవామనం॥ దండ
కాగమనవిరోధక్రోధవిరాధానాజ్వాలాజలధరం శ్రీశ్రీధరం॥ శరభంగసుతీక్ష్ణాత్రిదర్శనా
శీర్వాదనిర్వ్యాజకుంభసంభవకృపాలబ్ధబహుదివ్యాస్త్రసముదయార్చితప్రకాశం శ్రీహృ
షీకేశం॥ పంచవటీతటీసంఘటితవిశాలపర్ణశాలాగతశూర్పణఖానాసికాచ్ఛేదనమానా
వబోధనమహాహవారంభణవిజృంభణరావణసయోగమాయామృగసంహారకార్యరలా
భం-శ్రీపద్మనాభం॥ రాత్రించరపరవందపావహృతసీతాన్వేషణరథపత్త్రిరథక్షోభశిథి
లీకృతపక్షజటాయుమోక్షబంధుప్రియావసాననిర్బంధనకబంధవక్త్రోదరశరీరనిరోధరం-
శ్రీదామోదరం॥ శబర్యుపదేశపంపాతటహనుమత్సుగ్రీవసభాషితబంధురాద్బంధుదుం
దుభికళేబరోత్పతనసప్తతాళచ్ఛేదనవాలివిదారణప్రసన్నసుగ్రీవసామ్రాజ్యసుఖవర్షణశ్రీ
సంకర్షణం॥ సుగ్రీవాంగదనీలజాంబవత్పనసకేసరీప్రముఖనిఖిలకపినాయకసేవాసముద
యార్చితదేవం-శ్రీవాసుదేవం॥ నిజదముద్రితాజాగ్రత్సహప్రాంజనేయవినయవచనరద
నాంబుధిలంఘితలంకిణీప్రాణోల్లుంఠనజనకజాదర్శనాక్షయకుమారమారణలంకాపురీద
హనతత్ప్రకథితసుకప్రసంగహృష్టద్యుమ్నం శ్రీప్రద్యుమ్నం॥ అగ్రజోదగ్రహానిగ్రహాపలా
యమానసీయనిజశరణ్యాగణ్యపుణ్యోదయవిభీషణాభయప్రదానానిరుద్ధం శ్రీమదనిరుద్ధం॥
అపారలవణపారావారసముజ్జృంభితోత్కరణగర్వనిర్వాపణదిశాసమర్థసేతునిర్మాణప్ర
వీణాఖిలతరుచరోత్తమం శ్రీపురుషోత్తమం। నిస్తులప్రహస్తకుంభకర్ణేంద్రజిత్కుంభనికుంభా
గ్నిపర్ణాతికాయమహోదరమహాపార్శ్వాదిదనుజతనుఖండనాయమానకోదండగుణస్ర
వశోషణహతశేషరాత్రించరవ్రజ-శ్రీఅధోక్షజం॥ అకుంఠితాణోపకంఠదశకంఠీరవకంఠలుం
రనాయమానజయావహం శ్రీనారసింహం॥ దశగ్రీవానుజపట్టభద్రత్వాశక్యవిభవలంకా
పురిష్వరణసకలసామ్రాజ్యసుఖోర్జితం శ్రీమదచ్యుతం॥ సకలసురాసురాభ్యర్థితప్రజ్వలిత
పావకముఖప్రాతాయమానసీతాలక్ష్మణానుగతమహనీయపుష్పకాదిరోహణనందిగ్రామ
స్థితభ్రాతృభిర్వ్యతజటావల్కలవిసర్జనాంబరభూషణాలంకృతశ్రేయోవివర్ధనం శ్రీజనార్ద
నం॥ అయోధ్యానగరపట్టాభిషేకవిశేషమహోత్సవనిరంతరదిగంతవిశ్రాంతహారహీర
ర్పూరపయఃపారావారపారదనాళికకుందేందుమందాకినీనందనసుధేనుశరదంబుదాళిన
రదంభోళిశతధారాధావళ్యశుభకీర్తిచ్ఛటాంతరపాండురీభూతసభావిభ్రాజమాననిఖిల
భువనైకయశస్సాంద్రం శ్రీఉపేంద్రం॥ భక్తజనసంరక్షణదీక్షాకటాక్షశుభోదయసము
జ్ఝురిం-శ్రీహరిం॥ కేశవాదిచతుర్వింశతినామగర్భసందరీతనిజకథాంగీకృతమేధావర్ధిష్ణుం
శ్రీకృష్ణం॥ సర్వసుపర్వపార్వతీహృదయకమలతారకబ్రహ్మనామం-సుపూర్ణకామం॥ భవ
చరణానుగుణసాంద్రం॥ భవజనితభయోచ్ఛేదవిచ్ఛిద్రమచ్ఛిద్రంభక్తజనమనోరథోన్నిద్రం
భద్రాచలరామభద్రం రామదాసప్రసన్నం భజేహం భజేహం॥ వ॥ అని యిట్లు బహువిధంబు
లగనుతించి మరియు సంగృష్ణనామాభివర్ణనంబు సేయుచున్నారు॥ సావేరి-అట

కలయే గోపాలం కస్తూరితిలకసుఫాలం-కుండలరుచిలలితకపోలం-జలజసన్నిభకాం
తికాంతం-జగన్నాథపురనిశాంతం॥ క॥ అనుపమరూప-మహితమణినదకలాపం-సాగతగో

౹-వనితా మతా పంకురిమ నోని రేజిత రణంబవనజసన్నిభ దారునరణం॥క॥ జనితదివ్యాకాం కరాంభోజ నవనీత॥ మలభవభవ మునిగీతం। వివిధకుసుమాలంకారితంవిమలబృందావనవిహారం॥క॥ భాసితభావ్య-భద్రాద్రినివాసనిదానం-దివ్యాసంచ-భాసురగాత్ర రాజశేఖర రాజమానం-రామదాసహృదయనిధానం॥క॥ వ॥ మరియు నేమని వేడుకొనుచున్నారు॥

మణిరంగు-ఆది. నందబాలం- భజరేనందబాలం - బృందావనవాసుదేవ - బృందలోలం॥నం॥ జలజసంభవాదివినుతచరణారవిందం-కృష్ణ- లలితమోహన గాధాపదనసదనమిళిందం॥నం॥ నిటలతటస్ఫుటకుటిల నీలాలకబృందం కృష్ణ కుటిలశోకిత గోపికాధరను కిరణం॥నం॥ గోపవంశీర వాసగోపికాకాంతం॥కృష్ణ॥ ఆదిత్యవంశసోమ భద్రాద్రిధామం॥నందబాలం॥ వ॥ ఈప్రకారంబుగ రామదాసు రామునినినుతింపుచున్న సమయంబున

తో॥ అసలితమతిని యాత్రశరణ్యుడవ్యయుడై వేగముగా॥ సుతుహాని వికసాంబుకమెచ్చితిసుఖపడమిచ్చెదవాగా॥ ఇది॥౧౧౭॥ అని యగధిశుడు రాముడిచ్చెను అడిగినవరములన్ని। నినుతన్నాయి యాశ్రమములోనుండుము యికవర్ష ంబులుకొన్ని॥ ఇది॥౧౧౮॥ ఆవలనినునంగీకరించుటనం పెవరథమునూ। భువనంబులుబాగ డగరమ్మానాభువనమునకుపయిమానసనూ ॥ది॥౧౧౯॥ వ॥ అనియిట్లు ప్రత్యక్షంబైనా దేవుండానతిచ్చినమధురవచనంబు కర్ణగోచరంబులగుటయు రామదాసుగారందువలనగలిగిన యానందాతిశయంబునం బరవశులయి రామనామంబఖిలజగన్మయంబనివచింపుచున్నారు. వరాళి- ఆది. అంతా రామమయం-ఈ జగమంతా రామమయం- అంతరంగమున నాత్మారాముడనంతరూపమున వింతలుసలుపగ॥ అం॥ సోమసూర్యులును సురలుతారలును-ఆమహాంబుధులు వనీజంబులు॥ అం॥ అండాండంబులు-పిండాండంబులు బ్రహ్మాండంబులు బ్రహ్మలు మొదలుగ॥ అం॥ నదులువనంబులు నానామృగములు-వివిధకర్మములు వేదశాస్త్రములు॥ అం॥ అష్టదిక్కులును నాగశేషుడును-అష్టవసువులు నరిషడ్వర్గము॥ అం॥ ధీరుడు భద్రాచల రామదాసునికోరికలొసగెడు తారకనామము॥ అం॥ మ॥ ప్రకటోంకారనివాసముక్ బ్రహ్మజంబద్వేషిత వ్యంబు। తారకరామమ వాని సుతంబు జపలమంత్రంబాసురధ్వంసముక్ । సకలామ్నాయ సముక్ జగత్ప్రికటమక్ సన్ముక్తిమార్గంబుమా। మఃషడ్వర్గహారంబు రామవిలసన్మంత్రంబు నన్బ్రోవుతక్॥

వ॥ ఇట్లు రామనామాధివర్ణసంబాచరించి తదీయజపసిద్ధికాదికారణంబగువైరాగ్యంబత్యుత్తమంబని వివరించుచున్నారు.

నాదనామక్రియ ఆది.

భళిరా వైరాగ్యమెంతో బాగై యున్నాది-చంచలమైన నామనసు నిశ్చలమై యున్నాది॥ భళి॥ అరిషడ్వర్గములన్నింటికరుగుచున్నది- శ్రీహరినామస్మరణజిహ్వాకనువై యున్నాదీ॥ భ॥ గురుధ్యానమందే మనసుకుదురైయున్నాదీ-చిత్తపెరుపై యారింటిమీదనిగవైయున్నా ॥ది॥ భ॥ పరులధనము జూచితే పెన్పాముగ నున్నదీ-అల-పరభామలందు మాతృభావమున్నా॥ది॥ భ॥ పరమశాంతమెన్నగను బాగై యున్నాదీ-మాకు- పరతత్త్వమందే బుద్ధిపుట్టియున్నాదీ॥ పరమును వేరులేనివిధమై యున్నాదీ- కృష్ణతో బాసె మోక్షమునకు తెరువైయున్నదీ॥ భ॥

తో॥ పలుదిక్కుల శ్రీరామదాసు చేసిన సద్గతికేగగనేగా- అలరులవర్షము గురిసిరమరులు అతిహర్షముతో బాగ॥ ఇది ౧౨౦॥ మ॥ తతభోగాసుఖహారిచిత్తులకుబోధం బూరమైభక్తసు। లోకుతరింగ రూకెల్ల దాపజేచు వేద్యుండైచిదానందుడై। శ్రీమిభృద్రనమ ప్రమోదకరుడై పేరొందగన్ శ్రీరాముడక్ । సతతంబు కాశికజంబునవే సేవాసుమోక్షకాంక్షినై॥

వ॥ ఇవ్విధంబున వైరాగ్యప్రభావంబభివర్ణించుచునిహసుఖంబులయం
దాశక్తిలేక వార్ధక్యంబంచలంచలరానున్నయది జరాభారంబుచే పీడింపబడక
మున్నె భగవత్సాన్నిధ్యంబు చేరగలిగెడినాకో యని రామదాసుగారు కీర్తనలు
సేయుచున్నారు॥ మోహనరాగము-చాపుతాళము.

గోవిందసుందరమోహనదీనమందార గరుడవాహన- భవబంధాదిదు
ష్కర్మదాహనభక్తవత్సల త్రైలోక్యపావన ॥ గో॥ సతిసుతులపై ప్రేమగో
సితి సతతము సిరిపై బారపెసితి మదిలో మిమ్ము జూడగోరితిమీ దయకెప్పుడెపుడె
దురెచూచితి॥ గో॥ చాలాదినములనుండి వేడితి కాలహరణముచేసి విడనాడితి-
నీలౌసినామము పాడితి కెమెరసిముందొకవిధమున వేడితి॥గో॥ దీనరక్షకుడనిపిం
చునుపతీరునమీకృపగందును-మానసమునననమ్మియుందును-నామనవిచేకొనవే
మనందును॥గో॥ అధికుడవనినమ్మనందుకు ఆశ్రయించితే శ్రమపెట్టెదెందుకు-
వెదకి మిమ్ము గొలిచెదెందుకు నాకిది పూర్వకృతమనేటందుకు॥గో॥ దాపైవచ్చె
వృద్ధాప్యము ఇకరాపెవ్వరు సామీప్యము- ఎంతని వినిపింతు గోప్యము మీకెఱు
కజూపు స్వరూపము॥గో॥ రామతీర్థమందు లేవేమో పునికి నిజమైతె మొరవినగా
వేమో- కరిని గాచిన హరివికావేమో రామదాసుని మొరవినిరావేమో॥గో॥

యమునాకల్యాణిరాగము-ఆదితాళము.

రామకృష్ణగోవిందనారాయణా॥ శ్రీ॥ రామకృష్ణగోవిందనారాయణా॥
రామకృష్ణాయని ప్రేమతో పిలిచితే। మోమైనజూపవేమి నారాయణా॥ రా॥ అం
డజవాహన పుండరీకాక్ష నీ। దండ జేరినానయ్యా నారాయణా॥ రా॥ మాధవ విష్ణు
మధుసూదన శ్రీధర। శేషశయన శ్రీమన్నారాయణా॥ రా॥ వాసుదేవ ముకుందవ
నమాలి చక్రధర। నారసింహాచ్యుత నారాయణా॥ రా॥ పతితుడనని మిమ్ము బతి
మాలుకొన్న సీతా। పతి నన్ను కావవేమి నారాయణా॥ రా॥ రామదాసుని బ్రోవ
ప్రేమతో భద్రాచల। ధాముడయిన శ్రీమన్నారాయణా॥ రా॥ వ॥ అయ్యవి
ధంబున రామదాసుగారు నిర్మలచిత్తంబున దేహాద్యభిమానంబులు వదలి రాముని
యనంత నామంబులు వర్ణనంబు చేయుచున్నారు॥ తో॥ కరుణాకరు నానతి క్ర
మమొప్పగ గడపె రాము దాసిలను। సురలు మునులు నెరుగగ రాముడు సుమరథ
మంపెను దాసునకూ॥ ఆ॥ రథముజూచి యా రామదాసుడతి రమ్యముగానందరికి
సదయత జెప్పుచు సన్నుతి సేయుచు సాగెను శ్రీహరిపురికి॥ ఇది॥ వ॥ ఇట్లు విమా
నరాజంబు శ్రీహరిప్రేరితంబై సాక్షాత్కరించిన నాతడు మావతుండత్యంతసం
తుష్టాంతరంగుడై కృతార్థుండనయితి నింక నీవిమానంబునధిరోహించి మహాకు
మారికామనోనాయకుని పాదారవిందంబులర్చింపంజని మోదంగాకయని సక
లేంద్రియంబుల స్వశ్యంబు జేసుకొని మోహంబును నిర్మూలంబు చేసి సత్పురుషుల

కాశ్రీతావసంబు సేయుట నైజంబుగావున బహుదినంబులనుండి తనకు శిశ్రూష చేయుచునాశ్రయించియున్న తనభార్యం బిలిచిన నా సాధ్వి కొంచము పనియున్నది వచ్చెదనని నని ప్రత్యుత్తరంబిచ్చెనయనివి మానంబు పయింగూర్చుండి పురంబు నందలి భాగవతశ్రేష్ఠులం గనియిట్లనుచున్నారు॥ పున్నాగ-ఆది

తర్లిపోతాము బాలాదయవుంచండీ ఇకను। మళ్ళిజన్మాలకు రాముని మదిలో నుంచండీ॥ త॥ బార్లుగట్టి భక్తవరులు భజనలు సేయగను॥ మూడు॥ యేర్లుగలసి నట్టిదారి యెరిగి వేగముగను॥ త॥ సోహమని యేటికత్తి చేతనే బూని॥ అష్టై॥ మోహపాశముల నెల్ల నొదటికి త్రుంచి॥ త॥ ఈషణత్రయముల నెల్ల నిలలో నేడించి సం॥ శోషాసాగరమునందే సంచరించుచూ॥ త॥ తారకమంత్రౌషధధారలు గ్రోలి॥ యేత్రు॥ మీరగాను మోక్షపదవి హెచ్చి నేగాంచి॥ త॥ ఆరుకమలములమీదనద్భుతమైన। సహస్రారకమలమందు జేరి సంతసింపుచూ॥ త॥ చకరు-నిభద్రాద్రిరామస్వామికృపచే॥ పెం॥ పెకికి-రామదాసుడనే పేరు చేతను॥ త॥ శా॥ గాలిందూలినజాన చేదడిసినక గాఢాగ్ని చేగాగిని॥ వ్యాళంబాత్మవిముక్తకంచుకముపై వ్యాహోహముం బాల్పన। ట్లాలోలాంగము పైనిరూఢమమతాహంకారముల్లేక నా। త్మాలోకస్థితినుండె బండితుడు నిత్యానందముం బొందుచున్॥

తే॥ సలలితముగ శ్రీరామదాసుడిల సద్గతికేగగ వేగా। అలరులవర్షముగురిసిరమరులతిహర్షముతో బాగా॥ ఇది॥ వ॥ ఇవ్విధంబున రామదాసుండు॥

చ॥ శరయుగళప్రదీప్తశరశార్ఙ్గధరుండరివునాశకారియై। స్ఫురితజటాశిరస్థుడయి ధీమదమత్తయుతుండై శ్రీతారసం। హారుడయి విహారధరుండైన హాలిత్తుణుండై చరించుచున్ స్థిరరఘురామసంస్మరణజేసి యభీష్టమునొందె ధీరుడై॥

వ॥ అంత నా రామదాసుని భార్య తనపెనిమిటి పిలిచినపుడు చేయుచున్న గృహకృత్యము గుదిర్చుకొని వెలపటికి వచ్చి విమానంబు జూచుచునూర్ధ్వముఖులై యుండెడి పురజనంబులం జూచి కొంతతడి యూరక నిలిచియుండి పిదప తన భర్త పరమపదంబునకుం బోవుచు తన్ను బిలుచుట తెలిసికొని పెక్కుకాలంబు వస్మత్స్వామిని సేవజేసియు వానేరము జేసితుదకు నిర్భాగ్యదశనొందితిగదా యని చింతించి గృహమును పరిత్యజించి భద్రశైలశిఖరంబున శ్రీరామదేవుని యాలయముఖమంటపంబునం జేరి యిట్లని మొఱబెట్టుచున్నది॥

సావేరి-ఆది. అయ్యయ్యో నేనేరనైతి-ఆదినారాయణుని దెలియనైతిని॥ పె య్యారుజన్మాల వెతల జెందితిగాని-చయ్యన సద్గతిసాధించలేనైతి॥ అ॥ మోసమేమని తలచియుండు-దోషవాసనలతగిలినే నిందు-ఆశాపాశములు అరసి బ్రోచిమూఁదు- వాసిగవైరాగ్యవాసనగననైతి॥ అ। మూడు మేలని నమ్మియుండి-యిరు- మూడు శత్రులగూడియుంటిమూటికెంటిగూర్చిమూటి కెక్కువమైన కూటస్థు బాడగనికూడుండలేనైతి॥ అ॥ బంధకములద్రుంచివేసి-భద్రగిరిరాఘవులలో నేగలసి-సదయుడై నెలకొన్న శ్రీరామదాసునుస్థిరముగ చేపట్టిపో

షించుమః నైకి॥ అ॥ వ॥ ఇవ్విధంబునఁ జింతించియాయార్తశరణ్యుండగు పన్నగశాయి భక్తను
గూర్చి కపోయెనేని నేనీముఖమంటపంబునం గూర్చుండి నిరశనవ్రతంబునఁ బ్రాణంబులు విడిచెదగా రామ
దాసుగారిసాన్నిధ్యంబు చేరెదనని పరమదృఢభూతచిత్తురాలై యున్న యామె మెచ్చి శ్రీరా
ముడెరింగి యామెకుఁ బ్రత్యక్షంబై శీఘ్రకాలంబున పరమపదంబిచ్చెద నిచ్చటఁ గొన్నాళ్లలో ధ
ర్మకార్యములు నెరవేర్చుచు నీసుతుండీధర్మంబులఁ బరిపాలనంబు సేయునట్టి ప్రాయంబువచ్చు
పర్యంతంబీభద్రశైలంబున తులసీవనకైంకర్యంబు జేయుచుండుమని యాజ్ఞాపించి యంత
ర్హితులైరి అంతనాయమ్మయును రామాజ్ఞాప్రకారంబున తులసీకైంకర్యంబు జేయుచు బ్రార
బ్ధంబు ననుభవించి పరమపదంబు చేరెను. తే॥ రామదాసుకథవరద రామదాసు రచియిం
చె నుపూచనగా— ప్రేమతో సింగరిదాసుండీకథ ప్రకటనపరిచెను బాగా॥ ఇది॥ ఈకథభక్తి
తో నింపుగ విని పఠియించిన వారలకెల్లఁ— జేకూరును కైవల్యపదః శ్రీరాములదయవల్లన్॥
ఇది॥ ఇది: నరయ్యశ్రీహరిగోవిందాయనరయ్యా జనులూ— శ దయ మ శ్రీరామదాసునికథవిని
సద్గతిగన రయ్యా నరులూ॥ ఇది॥ శ్రీకరముగ భద్రాచలమందు చెలఁగు శ్రీరాముల కృపనూ— ప్రా
కటముగ రామదాసుఘనుడెరిఁగె పరమపదమును నకు॥ ఇది॥ ౧౭౬॥ శ్లో॥ మంగళం కోసలేం
ద్రాయ మహనీయగుణాత్మనే। చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళం॥ వేదవేదాం
తవేద్యాయ మేఘశ్యామలమూర్తయే। పుంసాం మోహనరూపాయ పుణ్యశ్లోకాయ మంగళం॥

చ॥ ప్రకటితకోసలేంద్రునకు భవ్యగుణాబ్ధికి చక్రవర్తికిన్। త్రిభువనమును సార్వభౌము
నకు రాజునకున్ని గమాంతవేదికిన్। సదమలమేఘవర్ణునకు సర్వజగజ్జన మోహనస్వరూ। ప
కునకు భక్తకీర్తికి కృపానిధికెప్పుడు భద్రమయ్యెడున్॥ మంగళహారతి. రామచం
ద్రాయ జనకరాజమనోహరాయ మామకాభీష్టదాయ మహితమంగళం॥ రా॥ కౌసలేయా
య మందహాసదాసపోషణాయ వాసవాదివినుతసర్వరదమం॥ రా॥ చారుకుంకుమోపేత
చందనానుచర్చితాయ హారకటకశోభితాయ భూరిమం॥ రా॥ లలితరత్నకుండలాయ తులసీవ
నమాలికాయ జలజసదృశదేహాయ చారు॥ రా॥ దేవకీపుత్రాయ దేవదేవోత్తమాయ భావజా
గురువరాయ భవ్య॥ రా॥ పుండరీకాక్షాయ పూర్ణచంద్రాననాయ అండజవాహనాయ అ
తుల॥ రా॥ విమలరూపాయ వివిధవేదాంతవేద్యాయ సుముఖచిత్తకామితాయ శుభగ॥ రా॥
రామదాసమృదులహృదయ తామరసనివాసాయ స్వామిభద్రగిరివరాయ సర్వమంగళం॥

మంగళహారతి. ధీరునకు వనధిగంభీరునకు దుష్టసంహారునకు ఘనమణిహారునకు
నూ— హారడిండీరనీహారహీరపటీర— తారాళికీర్తివిస్తారునకును॥ జయమంగళం నిత్యశుభ
మంగళం॥ మంగళము రామునకు మహితశుభధామునకు మంగళము సీతాసమేతునకునూ— మం
గళము సురమకుటమణికలితపాదునకు మంగళం క్షీరాబ్ధిమందిరునకూ॥ జయ॥ ఆద్యంతశూన్యునకు బ్ర
హ్మాదివేద్యునకు దుర్మదాభేద్యునకు భవరుజావైద్యునకునూ సర్వఫలప్రదునకు కామ్యాంతర
హితునకు— విద్యావివేకజనహృద్యునకునూ॥ జయ॥ జైత్రునకు సౌమిత్రిమిత్రునకు భక్తవనచై
త్రునకు నవపద్మనేత్రునకునూ— మిత్రవంశాబ్ధిసన్మిత్రునకు సురవినుతపాత్రునకు జగదవన
సూత్రునకునూ॥ జయ॥ మంగళహారతి. మంగళం మంగళం మంగళం శుభమంగళాయ భ
వతే॥ కోటిమన్మథరూపా— శతకోటికీర్తికలా— కనకపటుకాంబరకటితటకాంత కఘోటకాది
నిశాటసంహార॥ నారదగానవిలోల— బుధజనావనశీలా— హారహీరపటీరశరమందార
కీర్తివిహారగిరిధర॥ సోమశేఖరనుతచరిత్ర గుణధామ పద్మజనుత లక్ష్మామజనక రమామనోహర భ
మదనుజవిరామ పాలయమాం॥ జోలపాట. జోరవికులశుభాంగ జోజనన్నుతాంగ కరు
ణారసాపాంగ ... ణాంతరంగా॥ జో॥ శ్రీవిజయపాలవారిధిబవ్వళింపా— దేవబృందము

లక్ష్మి ఁసన్నుతింపఁ బ్రాభవ మొంచినవారి భక్తిపాలింప- దైవరాయడమాకి తర హేవర్ణిం పా॥ జో॥ గురుతరంబుగ ధర్మగుణము చేపట్టి-దుర్దాన-కోటిదురమున సుగొట్టి-రణ గర్వితాత్రాణబిరుదు చేపట్టి-కరుణతో కౌసల్యగర్భమున బుట్టి॥ జో॥ కమలసంభవవి నుత ఘనసుగుణసాంద్రా-అమితదుష్టభుజంగ యహితుండికేంద్రా-విపుల వైభవ ములను వెలయు దేవేంద్రారమణితో వెలసితివి రఘురామచంద్రా॥ జో॥ జో॥

హెచ్చరిక. హెచ్చరికె శ్రీరామ హెచ్చరికె జయరామ హెచ్చరికె రఘు రామ- హెచ్చరికె రామా॥ బంగారుగిన్నియలఁ బొంగుదీరిన పాలు అంగనలు దె చ్చిరవె హెచ్చరికె పచ్చకర్పూరపువిడెము హెచ్చుగ సీత యందిచ్చుచున్నది గైకొను దేవ॥ హె॥ తళుకుబంగరుపిళ్లుగలచామరాలు భక్తవరులేయుచున్నారు దేవ॥ హె॥ పరిమళద్రవ్యములు పన్నీరు అత్తరు పరమదయగొను సార్వభౌమా॥ హె॥ బోటులిరువురు వీణె మీటి పాటలు నాడ-నీటుగను వినునట్టి మేటి॥ హె॥ వాసిగా నర సింహదాసపోషక శ్రీని-వాస భద్రాద్రి శ్రీరామ॥ హె॥ సీసమాలిక.

దశరథసుతుడవై తాటకిమర్దించి గాధేయుసవనంబు గాచి పిదప రాతి నాతిగ జేసి రాజశేఖరు విల్లు జగము మెచ్చగ విరిచి చెలువెగాంచి సీతను బెండ్లాడి శివశిష్యుడైనట్టి పరశురాముని ప్రజ్ఞభంగపరచి తండ్రియానతిగొని తమ్మునితో డను వైదేహితోగూడి వనముకేగి రక్కసిచెవులను ముక్కున గోయించి ఖర దూషణాదిరాక్షసుల ద్రుంచి- మాయామృగంబును మాటలోనవధించి వనితను గోల్పోయియిన జూచి - వనమున వెదుకుచు వలనుగా నొకచోట గృధ్రరా జుకు సరక్రియలొనర్చి- శబరియిచ్చినపండ్లుంచ విజూచి భక్షించి కిష్కింధకేతెం చి కీశవాధు- వాలిని వధియించి వనచరరాజ్యంబు సుగ్రీవునకొసంగి సుగుణి యైన వాయునందనువల్లనై దేహియున్నట్టిచోటు చెరింగి వనాటకోటి కొలువగాన డిచియు జలధికూలము జేరి సేతుబంధము నర్చి శీఘ్రముగను-రావణాదికసర్వ రాక్షససంహారమాచరించి సరమమగని నేలి సీతగొందును సాకేతపురము చేరి- ధరణిలో పలిసింగరిదాసు బ్రోవ- పట్టమకుటరతో గట్టుకొనినరామ - చంద్రక తిబ్రోవుము చంద్రతారకము గ॥

శ్రీరామదాసుచరిత్రము సంపూర్ణము.

శ్రీరామచంద్రార్పణమస్తు.

శుభం భవతు.